కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : సోమవారం, 3 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 59, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## తొలి 100 రోజుల... ప్రణాళికపై మోడీ సమీక్ష

మూడోసారి అధికారం భాజపాదేనంటున్న ఎగ్జిట్ పోల్స్


02



## ఏపీని తాకిన నైరుతి

మరో మూడు రోజుల్లో తెలుగు రాష్ట్రాలకు విస్తరణ


02



# ఏపీలో కూటమికే అధికారం

**కూటమికి 97నుంచి108 అసెంబ్లీ స్థానాలు**

**12 పార్లమెంట్ స్థానాలు**




అమరావతి జూన్ 2 (నిఘా న్యూస్): ప్రిపోల్స్‌లో సర్వేలతో పాటు ప్రజల నాడి తో ఖచ్చితత్వం మా కలం నిఘా నైజం. సర్వేలు కాదు ప్రజానాడి ఖచ్చి తత్వాన్ని ప్రజల అభిప్రాయాన్ని ఖచ్చితంగా చెప్పేదే కలం నిఘా దినపత్రిక. గతంలో దుబ్బాకలో జరిగిన ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని చెప్పాము. మొన్న తెలంగాణ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఏ గెలుస్తదని బల్లగుద్ది చెప్పడం జరిగింది. ఇప్పుడు అదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ ఓటరు ఎటువైపు ఉన్నారు అంతు పట్టని మిగతా2లో..

# మూడు జోన్లుగా... తెలంగాణ అభివృద్ధి

## బానిసత్వాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం అంగీకరించదు

రాష్ట్ర గీతంగా జయ జయ హే తెలంగాణ ఆవిష్కరణ.. అందరి ఆమోదంతో త్వరలో రాజముద్ర

హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ.. ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ. రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ తెలంగాణగా ఏర్పాటు

- తెలంగాణ డ్రీమ్ గా 2050 మాస్టర్ ప్లాన్
- తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం
- పాలకులకు, ప్రజలకు మధ్య అడ్డుగోడలను బద్దలు కొట్టాం
- ప్రజల ఆకాంక్ష మేరకు టిఎస్ స్థానంలో టిజి
- మద్దతు ధరకు సకాలంలో ధాన్యం కొంటున్నాం
- తెలంగాణ ఇచ్చిన మన్మోహన్, సోనియాకు కృతజ్ఞతలు
- పరేడ్ మైదానంలో ప్రసంగించిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ జీవనశైలి స్వేచ్ఛ అని ఇక్కడి ప్రజలు బానిసత్వాన్ని భరించరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం రాష్ట్ర ప్రజల తత్వమని చెప్పారు. సంక్షేమం ముసుగులో చెరబట్టాలని చూస్తే ఇక్కడి సమాజం సహించదన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుక ల్లో ఆయన మాట్లాడారు. జాతీయ జెండా ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య ఉన్న అడ్డుగోడలు బద్దలు కొట్టామని వివరించారు. ఇందిరా పార్కులో ధర్నాలకు అనుమతినిచ్చినట్లు చెప్పారు. ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చామన్నారు. తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మ గౌరవానికి పట్టాభిషేకం జరిగి పదేళ్లు అవుతోందని మిగతా2లో..





# రాజ్‌భవన్‌లో దశాబ్ది ఉత్సవాలు

**జెండా ఆవిష్కరించిన గవర్నర్**

**సచివాలయంలో సిఎస్ శాంతి కుమారి**

**అసెంబ్లీలో స్పీకర్ జెండా ఆవిష్కరణ**

హైదరాబాద్ జూన్ 2(నిఘా న్యూస్): తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్ వద్ద జాతీయ పతాకాన్ని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్ది వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అవినీతి నిర్మూలనే మనందరి లక్ష్యమని గవర్నర్ చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో సీఎస్ శాంతికుమారి జాతీయ పతాకాన్ని మిగతా2లో..



## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భారాస విజయం



**మహబూబ్‌నగర్ జూన్ 2 (నిఘా న్యూస్):** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భారాస విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై భారాస అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి 109 ఓట్ల తేడాతో గెలుపొందినట్లు సమాచారం. మార్చి 28న పోలింగ్ నిర్వహించగా ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఉదయం మిగతా2లో..



## ఉద్యమ ఆకాంక్షల అమలుకు... బిజెపి మరో పోరుకు సిద్ధం

02

**తెలంగాణ కల సాకారానికి బిజెపి మద్దతు ఇచ్చింది**

**ఫోన్ టాపింగ్ కేసులో కేసీఆర్ రక్షిస్తున్న రేవంత్ రెడ్డి**

**ఆవిర్భావ దినోత్సవంలో ఎంపి లక్ష్మణ్**

## ఫోన్‌ట్యాపింగ్‌లో... ప్రభాకర్ రావు రాకను... అడ్డుకుంటున్న కేసీఆర్

**హరీష్ రావును అమెరికా పంపి రాయబారం జరిపారు**

**తెలంగాణ ఇచ్చిన సోనియా కాళ్లు మొక్కిన కేసీఆర్**

**సోనియాను పొగిడిన నోటితోనే తిడుతున్నారు**

**మంత్రి కోమటిరెడ్డి సంచనల విషయాల వెల్లడి**

**హైదరాబాద్ జూన్ 2(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు తర్వాత భారాసలో ఎవరూ ఉండరని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస అధినేత కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. మంత్రి పదవి రాలేదనే కారణంతోనే అప్పట్లో తెలంగాణ ఉద్యమం చేపట్టారని, అమాయకులను రెచ్చగొట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్‌తో భోజనం చేయాలంటే రూ.లక్ష వసూలు చేసేవారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలంతా సోనియాగాంధీకి మిగతా2లో..





## సిక్కింలో క్రాంతి మోర్చా... అరుణాచల్‌లో బిజెపికి పట్టం

**న్యూఢిల్లీ జూన్ 2(నిఘా న్యూస్):** సిక్కింలో అధికారంలో ఉన్న క్రాంతికారీ మోర్చా మరోమారు అధికారం నిలబెట్టుకునే దిశగా క్లీన్ స్వీప్ అంచున ఉండగా, అరుణాచల్ ప్రదేశ్‌లో బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకుంది. మధ్యాహ్నం వరకు ఉన్న సమాచారం ప్రకారం 60 స్థానాలున్న మిగతా2లో..

## దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకం

**తెలంగాణ అవతరణ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని**

02

**తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న మోడీ**



# మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చినం

**అమరవీరుల కలలను నెరవేర్చాలి**

**ఆరోగ్యానికి అమలు చేస్తాం**

**తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సోనియా**



**న్యూఢిల్లీ జూన్ 2(నిఘా న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంపై సోనియా వీడియో సందేశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అమరులకు శ్రద్ధాంజలి ఘటించిన సోనియా ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఏర్పాటు చేశామన్నారు. పదేళ్లలో తెలంగాణ ప్రజలు నన్ను ఎంతో మిగతా2లో..



# మోకాళ్ళ ఎత్తు లేనోళ్లు.... బిఆర్ఎస్‌ను ఖతం చేస్తరంట

- ఎన్నికల్లో గెలుపోటములు సహజం
- బస్సు యాత్రతో ప్రజల్లో మళ్లీ కదలిక వచ్చింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 105 సీట్లు
- ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారి వల్లనే ఉద్యమం
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్ జూన్ 2(నిఘా న్యూస్): ఎన్నికల్లో గెలుపోటములు సహజమని.. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మనకు మనమే కాదని.. ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు చెప్పుకోవాలని అన్నారు. కొన్ని క్షణాలు చాలా గొప్పగా ఉంటాయన.. కొన్ని క్షణాలు బాధగా ఉంటాయని మిగతా2లో..

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భారాస విజయం

(మొదటిపేజీ తరువాయి)

8 గంటల నుంచి మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కౌంటింగ్ నిర్వహించారు. ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో మొత్తం 1,439 మంది ఓటర్లు ఉండగా 1,437 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. కౌంటింగ్ కోసం మొత్తం ఐదు టేబుళ్లు ఏర్పాటు చేశారు. 1437 ఓట్లలో 21 చెల్లనివిగా గుర్తించారు. మిగిలిన 1416 ఓట్లలో నవీన్‌కుమార్ రెడ్డికి 762, మన్నె జీవన్‌రెడ్డికి 653, స్వతంత్ర అభ్యర్థికి ఒక్క ఓటు వచ్చాయి. భారాస అభ్యర్థి విజయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి శాసనసభ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.

## మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చినం

(మొదటిపేజీ తరువాయి)

గౌరవించారని ప్రజల కల నెరవేర్చే బాధ్యత తమపై ఉందన్నారు. అమరవీరుల కలలను నెరవేర్చాలి.. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను రేవంత్ సర్కార్ అమలు చేస్తుందని ఆశిస్తున్నా అంటూ సోనియా వీడియో సందేశంలో పేర్కొన్నారు.

## సిక్కింలో క్రాంతి మోర్చా... అరుణాచల్‌లో బిజెపికి పట్టం

(మొదటిపేజీ తరువాయి)

అరుణాచల్‌లో మెజారిటీ 31 స్థానాలు కాగా బీజేపీ ఇప్పటికే 28 సీట్లలో గెలుపొందింది. 19 స్థానాల్లో లీడ్‌లో ఉంది. ఆ పార్టీ అంతకుముందే 10 స్థానాల్లో ఏకగ్రీవంగా గెలుపొందింది. సిక్కింలో ఎస్‌కెఎం ఏడు స్థానాలను గెలుచుకుంది. 24 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. నేషనల్ పీపుల్స్ పార్టీ అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు స్థానాలు గెలుచుకోగా, మూడు చోట్ల లీడ్ లో ఉంది. స్వతంత్య అభ్యర్థులు 5 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, 2 స్థానాల్లో గెలుపొందారు. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలలో ఏప్రిల్ 19న ఓటింగ్ జరిగింది. సిక్కింలో మొత్తం ఓటింగ్ శాతం 79.88 కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లో 82.95 శాతం జరిగింది. సిక్కింలో అధికార రీఐఓ, ప్రతిపక్ష రీఆఈ మధ్య కీలక పోటీ నెలకొంది. అక్కడ పోటీలో ఉన్న 146 మంది అభ్యర్థుల్లో ప్రముఖులు ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్, ఆయన భార్య కృష్ణ కుమారి రాయ్, మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్, మాజీ భారత ఫుట్‌బాల్ క్రీడాకారుడు భైచుంగ్ భూటియా, బీజేపీకి చెందిన నరేంద్ర కుమార్ సుబ్బా ఉన్నారు. ఎస్‌కేఎం, ఎస్‌డీఎఫ్ 32 మంది అభ్యర్థులను నిలబెట్టగా, బీజేపీ 31 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. కాంగ్రెస్ 12 స్థానాల్లో పోటీ చేయగా, సిటిజన్ యాక్షన్ పార్టీసిక్కిం 30 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. 2019లో, ప్రేమ్ సింగ్ తమాంగ్ నేతృత్వంలోని ఎస్‌కెఎం 17 సీట్లు గెలుచుకోగా, ఎస్‌డిఎం 15 సీట్లు గెలుచుకుంది. 60 మంది సభ్యుల అరుణాచల్ అసెంబ్లీలో అధికార బీజేపీ, కాంగ్రెస్ మధ్యే కీలక పోరు నెలకొంది. బీజేపీ మొత్తం 60 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టగా, కాంగ్రెస్ 19 స్థానాల్లో మాత్రమే పోటీ చేసింది. నేషనల్ పీపుల్స్ పార్టీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థులను నిలబెట్టాయి. బొమ్‌డిలా, చౌకమ్, హయులియాంగ్, ఇటానగర్, ముక్తో, రోయింగ్, సాగలీ, తాలి, తలిహా, జిరోహపోలీ నియోజకవర్గాల్లో ఇతర అభ్యర్థులెవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో బీజేపీ10 స్థానాల్లో ఏకపక్ష విజయం సాధించింది. పోక్లోక్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన సిక్కిం మాజీ ముఖ్యమంత్రి సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ నేత పవన్ కుమార్ చామ్లింగ్, సిక్కిం క్రాంతికారి మోర్చా అభ్యర్థి భోజ్ రాజ్ రాయ్ చేతిలో ఓటమి పాలయ్యారు. భోజ్ రాయ్‌కి 8,037 ఓట్లు పోలవ్వగా, చామ్లింగ్‌కు 4,974 ఓట్లు వచ్చాయి. అంటే 3,063 తేడాతో ఓడిపోయారన్నమాట. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించారు. చామ్లింగ్ నామ్‌చేబంగ్ నుంచి కూడా పోటీ చేస్తున్నారు. అక్కడ ఆయన 1,935 ఓట్ల వెనుకంజలో ఉన్నారు.

## దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకం

**న్యూఢిల్లీ జూన్ 2(నిఘా న్యూస్):** గొప్ప వారసత్వం, భిన్న సంస్కృతులు తెలంగాణలో కనిపిస్తాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఆమె ఎక్స్(ట్విటర్) వేదికగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐటీ సేవల్లో రాష్ట్రం గుర్తింపు పొందిందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి తెలంగాణ అందించిన సహకారం ప్రతి భారతీయుడికి గర్వకారణ మని తెలిపారు. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నట్లు నరేంద్ర మోదీ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. దేశాభివృద్ధికి అందించిన సహకారం మరువలేనిది. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి తెలంగాణ ప్రత్యేకతలు. తెలంగాణ అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం.. అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తెలంగాణ సోదర సోదరీమణులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రం, దేశాభివృద్ధికి అందించిన సహకారం ప్రతి భారతీయునికి గర్వకారణం . గొప్ప చరిత్ర,విశిష్టమైన సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలు. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం నరేంద్ర మోదీ.

## రాజ్‌భవన్‌లో దశాబ్ది ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)



ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జెండా ఆవిష్కరించారు. గాంధీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలకు నివాళి అర్పించారు. గాంధీభవన్‌లోనూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, దీపాదాస్ మున్షీ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కూటమికే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో పీపుల్స్ పేరిట అనేక సర్వేలు చేసిన సర్వే సంస్థలు అందులో కొన్ని నిజాన్ని నిర్భయంగా చెప్పిన కొన్ని మాత్రం నిజాన్ని చెప్పలేక పోయాయి. అటువంటి తరుణంలో ప్రజల్లో తిరుగుతూ ప్రతి నియోజకవర్గ నుంచి లోతైన అధ్యయనం చేసి చెబుతున్నాం రేపు నాలుగో తారీఖున ఖచ్చితంగా గెలిచేది కూటమే అని చెబుతున్నాం. దాదాపు 97 నుంచి 108 స్థానాల్లో కూటమి విజయం సాధించబోతుంది. అని కలం నిఘా సర్వేలో తేలిన నిజం.

# మూడు జోన్లుగా... తెలంగాణ అభివృద్ధి



(మొదటిపేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరులకు నివాళులు అర్పించారు. ఆరు దశాబ్దాల కలను నెరవేర్చిన ఆ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.బానిసత్వాన్ని తెలంగాణ భరించదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ యువత కోరుకున్నట్టుగా టీఎస్ స్థానంలో టీజీ ఏర్పాటు చేశామని వివరించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి రాష్ట్రం ఏడు లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్ గుర్తుచేశారు. రాష్ట సంపద పెంచడం, ఆర్థిక పునరుజ్జీవనం సాధించడం కోసం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కంకణబద్దులై పని చేస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజిస్తున్నామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి ఔటర్ రింగ్ రోడ్ వరకు అర్బన్ తెలంగాణగా ఉంటుందని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు సబర్బన్ తెలంగాణ అని రీజనల్ రింగ్ రోడ్ నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గల ప్రాంతాన్ని గ్రావిరీణ తెలంగాణగా పరిగణిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను సీఎం రేవంత్ విడుదల చేశారు. తెలంగాణ డ్రీమ్ 2050 మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా రాష్ట్ర గీతం లేదు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా ఉండాలని అనుకున్నాం. ఇప్పుడు రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటిస్తున్నాం. జాతి చరిత్రకు అద్దంపట్టేదే రాష్ట్ర చిహ్నం. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది అందులోనే. సూచనలకు అనుగుణంగా నూతన చిహ్నాన్ని రూపొందిస్తున్నాం. ప్రజల ఆకాంక్షల మేరకు టీఎస్‌ను టీజీగా మార్చాం.

సగటు గ్రావిరీణ మహిళా రూపమే తెలంగాణ తల్లి రూపంగా ఉండాలని రేవంత్ అన్నారు. తెలంగాణను మూడు జోన్లుగా విభజన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రావిరీణ తెలంగాణగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని తెలిపారు. త్వరితగతిన రీజినల్ రింగు రోడ్డు పూర్తిచేస్తామన్నారు. తాలు, తరుగు లేకుండా ధాన్యం కొంటున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొంటున్నాం. రైతుల ఖాతాల్లో రూ.7,500 కోట్లు జమ చేశాం. మూసీ సుందరీకరణ కార్యక్రమాన్ని చేపడతాం. దీనికోసం రూ.వెయ్యి కోట్లు కేటాయించాం. ప్రజల అవసరాలకు తగినట్లు మెట్రో విస్తరణ జరుగుతుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ నీరు ఇచ్చే ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. డ్రగ్స్, గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం అని వివరించారు. ఈ అంశంలో ఎంతటి వారున్నా వదిలిపెట్టం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10లక్షలకు పెంపును అమలు చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. 30 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. 11,062 పోస్టులతో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చాం. ఈ ఏడాది 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ.22,500కోట్లు కేటాయించాం. మండల కేంద్రాల్లో అంతర్జాతీయ మోడల్ స్కూళ్ల నిర్మాణం మా బాధ్యత. స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, రాజకీయ పార్టీల నేతలు. సిఎస్ శాంతి కుమారి, డిజిపి రవిగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## తొలి 100 రోజుల... ప్రణాళికపై మోడీ సమీక్ష

**న్యూఢిల్లీ జూన్ 2 (నిఘా న్యూస్):** కేంద్రంలో మూడోసారి అధికారం భాజపాదేనంటూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడడంతో కమలం పార్టీలో నూతనోత్సాహం కనిపిస్తోంది. ముందే చెప్పిన విధంగా వందరోజుల భవిష్యత్ ప్రణాళికపై ప్రధాని మోడీ దృష్టి సారించారు. అధికారం చేపట్టగానే చేసే ప్రాధాన్యతాంశాలపై ఉన్నతస్థాయిలో చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే కన్యాకుమారిలో దాదాపు 45గంటల పాటు ధ్యానం ముగించుకున్న ప్రధాని మోదీ వివిధ అంశాలపై సవిరీక్షలతో ఆదివారం షెడ్యూల్ బిజీ బిజీగా కొనసాగుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశాక అమలు చేయాల్సిన 'తొలి 100 రోజుల' ప్రణాళికపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. రెమాల్ తుపాను కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో వరదల ప్రభావంపై ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ తొలుత రివ్యూ



నిర్వహించనున్నారు. అనంతరం దేశవ్యాప్తంగా కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల వల్ల అనేక రాష్ట్రాలలో చోటు చేసుకుంటున్న మరణాలు, బాధిత కుటుంబాలకు సాయంపై సవిరీక్ష చేయనున్నారు. వీటితో పాటు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల పైనా ఉన్నతాధికారులతో చర్చించనున్నారు. మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత మొదటి 100 రోజుల కార్యాచరణపైనా ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ మేధోమథనం జరపనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఎన్నికలకు ముందే కేంద్ర మంత్రులకు సూచించారు. వంద రోజుల్లో అమలు చేయాల్సిన కార్యక్రమాల ప్రాధాన్యతా క్రమాన్ని రూపొందించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

## ఉద్యమ ఆకాంక్షల అమలుకు... బిజెపి మరో పోరుకు సిద్ధం

**హైదరాబాద్ జూన్ 2(నిఘా న్యూస్):** తొలిదశ తెలంగాణ ఉద్యమంలో 369 మంది ప్రాణాలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం బలి తీసుకుందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి భాజపా మద్దతు తెలిపి పోరాటం చేసిందన్నారు. ఏ ఒక్కరితోనే తెలంగాణ ఏర్పాడలేదన్నారు. అన్ని పార్టీలు, ప్రజలు ముందుండి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు బిజెపి బేషరతుగా మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర బిల్లుకు మద్దతు ఇస్తామని అప్పట్లో రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ పార్లమెంటు ఉభయ సభల్లో తెలంగాణ కోసం గళమెత్తారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రను వక్రీకరిస్తున్నారు. 1200 మంది బలిదానాల విరీద తెలంగాణ ఏర్పడింది. ఉద్యమ సమయంలో సోనియా గాంధీని రేవంత్ రెడ్డి బలిదేవత అన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక బలిదేవతను ఎలా ఆరాధిస్తున్నారు కేసీఆర్ ప్రభుత్వం కవులు, కళాకారులు, ఉద్యమకారులను విస్మరించింది. రేవంత్ రెడ్డి రాజకీయ వివాదాలు సృష్టించి కాలం గడుపుతున్నారు. తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్‌ను విస్మరిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెప్పడం సరికాదన్నారు. సకల జనులు పోరాటం చేసి సాధించుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అమలు చేయకపోవడం వల్లే కేసీఆర్‌ను గద్దె దించారు. ఆయన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి ఎందుకు అప్పగించడం లేదని లక్ష్మణ్ ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని భాజపా ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు. భారాస బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందన్నారు. అవినీతితో రాజ్యమేలుతూ తెలంగాణను ఆ పార్టీ పెద్దలకు ఏటీఎంగా మార్చారని ఆరోపించారు. 6 గ్యారంటీలు సహా ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని తెలిపారు. ఏ వర్గం ప్రజలను కదిలించినా ఆశాంతి, ఆగ్రహమే కనిపిస్తోందని చెప్పారు.

## మోకాళ్ల ఎత్తు లేనోళ్లు.... బిఆర్ఎస్‌ను ఖతం చేస్తరంట

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. అవి ఊహించుకుంటే ఇప్పుడు కూడా దుఃఖం వచ్చేలా ఉందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది అని.. ఈ సమయంలో ఆయన్ను స్మరించుకోకుండా ఉండలేమని అన్నారు. 25 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఈ గులాబీ జెండాది అని కేసీఆర్ అన్నారు. 'బీఆర్ఎస్ మహావృక్షం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక కొంత నైరాశ్యంలో ఉన్నాం. ఆ తర్వాత నేను బస్సు యాత్ర మొదలు పెట్టగానే మళ్లీ అదే గర్జన కనిపించింది. మోకాళ్ల ఎత్తు కూడా లేనోళ్లు ఏదేదో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఖతం అయితది అంటున్నారు. వందకు వంద శాతం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. రైతు బంధు ఊరికనే ఇవ్వలేదు. స్థిరీకరణ కోసం ఇచ్చాం. చేప పిల్లలు, గొర్రెలు ఇస్తుంటే కూడా అవమానించారు. బీఆర్ఎస్ హయాంలో గ్రావిరీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేశాం. ఎన్ని చేసినా కొంత విష గాలి వస్తుంది. ఆ గాలికి జనం కొంత అటు వైపు మొగ్గుచూపారు. గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసం. ప్రజలు ఏ పాత్ర ఇస్తే ఆ పాత్రలో పని చేయాలి. కరెంట్ విషయంలో ప్రభుత్వం తీరు బాధాకరం. రైతులకు విత్తనాలు గత పదేళ్లలో సక్రమంగా ఇచ్చాం. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో లైన్లో నిల్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ కు 105 అసెంబ్లీ సీట్లు వస్తాయ్. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ గెలిచాం. నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి విజయం ఖరారైంది. లోక్ సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చినా ఇబ్బంది లేదు. నూతన ఉద్యమ పంథా అవివాహకరించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజల పరిరక్షణెళి ధ్యేయంగా పనిచేద్దాం.' అని కేసీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. '1999లో అంతకు ముందు కాలంలో తెలంగాణ అనుభవించిన బాధ ఊహించుకుంటే ఇప్పుడు దుఃఖం వచ్చే పరిస్థితి ఉంది. యావత్ తెలంగాణ కరువులు, వలసలు, కరెంట్ కోతలు, ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆకలి చావులకు నెలవుగా ఉండేది. సరైన వ్యూహం లేకపోవడం వల్లే 1969 ఉద్యమం విఫలమైంది. 2001లో కాదు. 1999లోనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఉద్యమ రూపాలు గుర్తు చేసుకుంటే ఇప్పటికీ ఒళ్లు పులకరిస్తుంది.' అని కెసిఆర్ పేర్కొన్నారు. మన భాష మాట్లాడుతుంటే నవ్వుతారో ఏమో అనుకునే స్థాయి ఆనాడు ఉండేదని కేసీఆర్ అన్నారు. గతంలో తెలంగాణ అనే పదాన్ని పలకవద్దని అప్పటి స్పీకర్ అసెంబ్లీలో అన్నారని.. ఇక్కడి



భాష స్వచ్ఛమైన తెలుగు కాదని కొందర హేళన చేశారని గుర్తు చేశారు. 'వలసలు పోతుంటే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు కనీసం ఆపలేదు. స్ట్రీట్ ఫైట్ కాదు స్టేట్ ఫ్‌గ్‌ట్ అయితే చేస్తా అని వచ్చా. మళ్లీ ఉద్యమం నేను మొదలుపెట్టాను. అనేక పోరాటాల తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం. పాతాళంలో ఉన్న తెలంగాణను పైకి తీసుకొచ్చాం. పాటతోనే మొత్తం తెలంగాణ చరిత్ర తెలిసేది. చరణంలోనే మొత్తం తెలవాలి. అందుకే తెలంగాణ పాటతో పుట్టింది.' అని అన్నారు.తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్‌ను ఆజన్మ తెలంగాణవాదిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీర్తించారు. జయశంకర్ సార్ తెలంగాణ గురించి చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు.

## రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, జూన్2 (నిఘా న్యూస్):** జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం.. ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం.. అన్న గీతాలాపన అన్నిచోట్ల ప్రతిధ్వనించింది. జై తెలంగాణ అన్న నినాదం అందరి నోటా వినిపించింది.. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన తొలి, మలిదశ ఉద్యమకారులను గౌరవించుకుంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో దశాబ్ద ఉత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతమైంది. రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ఉద్యమకారులకు ఎమ్మెల్యే శంకర్ ఘనంగా సన్మానించుకున్నారు. ఒక్కసారి పూర్తి వివరాల్లోకి వెళితే.. ముందుగా షాద్ నగర్ పురపాలికలో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జెండా ఎగురవేశారు. పురపాలక చైర్మన్ కొందుటి నరేందర్, కమిషనర్ వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య కుమారుడు మురళి యాదవ్ కూడా కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులైన నాగిళ్ల గోపాల్ గుప్తా, మాజీ ఎమ్మెల్యే భీశ్వ కిష్టయ్యలను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో జెండా ఎగురవేశారు. అక్కడి నుంచి మండల పరిషత్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, జడ్పిటిసిలు వెంకట్రాంరెడ్డి, తాండ్ర విశాల, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలి మలిదశ ఉద్యమకారులు నాగిళ్ళ గోపాల్ గుప్త, భీష్మ కిష్టయ్యలతో పాటు ఉద్యమంలో పాల్గొన్నారు.

## ఏపీని తాకిన నైరుతి

### మరో మూడు రోజుల్లో తెలుగు రాష్ట్రాలకు విస్తరణ

**విశాఖపట్నం జూన్ 2 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని రాయల సీమ, నెల్లూరు జిల్లాల్లో నైరుతి రుతు పవనాలు ప్రవేశించాయి. రానున్న మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో రుతుపవనాలు విస్తరించను న్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అనుకున్న సమయం కన్నా మూడు రోజులు ముందే రుతు పవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడ చెదురు ముదురుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పొడి వాతావరణం ఉన్నచోట మాత్రం కొంత ఉక్కపోత ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది మొదటి మంచి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారిని సునంద పేర్కొన్నారు. ఈ సారి సకాలంలో దేశమంతా రుతు పవనాలు విస్తరించి భారీ వర్షాలు నమోదు కానున్నాయి. రెమాల్ తుపాను కూడా బంగ్లాదేశ్ వైపు మరలి పోవడంతో నైరుతి రుతు పవనాలు చురుగ్గా కదలడానికి అనువైన వాతావరణం ఏర్పడింది. నైరుతి రుతు పవనాలు త్వరగా రాష్ట్రంలోకి ప్రవేశించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి త్వరగా తెలుగు రాష్ట్రాల్లో రుతు పవనాలు కదులు తుండటంతో రైతులు విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గత ఏడాది సరైన వర్షాలు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈసారి జూన్ నెల సాధారణ వర్షపాతాన్ని మించి వర్షాలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. కేవలం జూన్ నెల ఒక్కటే కాకుండా సెప్టెంబర్ వరకూ సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దక్షిణాదిన సాధారణం కంటే అధిక వర్షపాతం ఉంటుంది. జూన్ సెప్టెంబర్ లో అధిక వర్షపాతం నమోదు కావచ్చని తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో గత మూడు రోజులుగా తీవ్రమైన ఎండ, వేడి గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో 50 డిగ్రీలు దాటి నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. నైరుతి రుతు పవనాలు త్వరగా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశిస్తుండటంతో ఎండ, వేడి గాలుల నుంచి ఉపశమనం లభించినట్లు అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

# ఫోన్‌ట్యాపింగ్‌లో... ప్రభాకర్ రావు రాకను... అడ్డుకుంటున్న కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

రుణపడి ఉండాలని చెప్పిన కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఆమె కాళ్లు మొక్కారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ చేపలు, గొర్రెల పంపిణీ పేరిట రూ.వేల కోట్లు తిన్నారు. ప్రపంచంలో వింత అని చెప్పిన మేడిగడ్డ మూడేళ్లలో కూలిపోయింది. మేడిగడ్డకు మరమ్మతులు చేసినా గ్యారంటీలేదని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. భారాస చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. వందల ఎకరాలు ఉన్నవారికి కూడా రైతుబంధు వేశారు. 70 వేల మంది టీచర్లు రిటైర్ అయినా డీఎస్సీ నిర్వహించలేదు' అని కోమటిరెడ్డి విమర్శించారు. కానీ తాము అలా కాకుండా పంద్రాగస్టుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయబోతున్నామని పునరుద్ఘాటించారు. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బయటపెట్టారు. ఈ కేసు విషయంలో అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో మాజీ మంత్రి హరీష్‌రావు దొంగచాటుగా గత సీఎండీ ప్రభాకర్ రావును అమెరికా వెళ్లి కలిసి వచ్చారని ఆరోపించారు. మే 26న ఎమిరేట్స్ విమానంలో హరీష్‌రావును కేసీఆర్



అమెరికా పంపారని విమర్శించారు. గత సీఎండీ ప్రభాకర్‌కి ఎప్పుడు ఫోన్ చేసినా హాస్పిటల్లో ఉన్నానని చెప్పేవాడన్నారు. అసెంబ్లీకి వచ్చే మొహం కేసీఆర్‌కి లేదన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలవలేదని ప్రమాణం చేయడానికి హరీష్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరికి చెప్పకుండా అమెరికా వెళ్లాల్సిన అవసరం హరీష్‌రావుకి ఏమొచ్చిందని నిలదీశారు. ఎన్ని రోజులైనా కేసీఆర్‌ని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ప్రభాకర్ రావును వెంటనే వచ్చి పోలీసులకు లొంగిపోవాలని కేసీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ కూడా తన తప్పు ఒప్పుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన ప్రభాకర్ రావును కలవడానికే హరీష్ అమెరికా వెళ్లారని ఆరోపణలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి నివాసంలో ఆదివారం విరీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రభాకర్ రావు ఇండియాకు రాకుండా ఆపేందుకే హరీష్ అమెరికా వెళ్లారన్నారు. ట్యాపింగ్ చేస్తూ భార్యాభర్తల ఫోన్లు కూడా విన్నారని ప్రభాకర్ రావు అప్రూవర్‌గా మారితే ఇబ్బంది అవుతుందని కేసీఆర్ భయపడు తున్నారన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలపై ప్రేమ లేదని చెప్పారు. తెలంగాణ జిన్నా లాగా కేసీఆర్ మారారని ఎద్దేవా చేశారు. జిన్నా కూడా ఒకరోజు ముందే స్వాతంత్ర్య దినోత్సవాన్ని చేసుకునే వారని సెటైర్లు గుప్పించారు. కేసీఆర్ కూడా ఒకరోజు ముందే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం చేసుకున్నారని విమర్శించారు. రాక్షస పాలన పోయిందని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు. మంత్రి పదవి రానందుకే కేసీఆర్ తెలంగాణ వాదం ఎత్తు కున్నారని దెప్పిపొడిచారు. ఉద్యమంలో కేసీఆర్ కోట్ల రూపాయలు వసూలు చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ రాజీనామాలు చేసింది కలెక్షన్ల కోసమేనని విమర్శించారు. ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని కేసీఆర్ అసెంబ్లీలో చెప్పాలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదని అన్నారు. జగన్ చేసిన మోసంతో కేసీఆర్ తెలంగాణను ఎండబెట్టారని ఆరోపణలు చేశారు. వరి వేస్తే ఉరే అని రైతులకు చెప్పి కేసీఆర్ మాత్రం వరి వేసుకున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యెల్మేటీ అమరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బాం, జగదీష్ గౌడ్, పి.జగన్ గౌడ్, మాజీ సర్పంచ్ సదానంద గౌడ్, సంతోష్ సింగ్, అలీ యాఫై, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, అబూబిన్ అలి, హాలీం, అన్సార్, ఫైజన్ బాంబ్, తదితరులు పాల్గొన్నారు.

*–బాలాపూర్, జూన్ 2 (నిఘా న్యూస్):*

## పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ నివాళులు



**ఖమ్మం, టౌన్ జూన్ 2 (నిఘా న్యూస్):** ఆరు దశాబ్దాల పోరాటంతో సాదించుకున్న తెలంగాణలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ నందు జాతీయ జెండాను వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొండమీద వెంకట్ ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు అధ్యక్షతన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలంగాణ అమరవీరులకు స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తాళ్లూరి వేణు మచ్చా లక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు, శంకర్ కోటయ్య, నర్సింహారావు, వెంకట్ బాబు, పాషా, బాబు, అంబాలా వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, విజయకుమార్, శైలంద్ర, సత్యవతి, రమ, సబిత, సురేఖ రాజ్యలక్ష్మి, పెవిలియన్ గ్రౌండ్ నందు ఉచిత కరాటే శిక్షణ పోందుతున్న పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన గడ్డి స్వప్న



**తూప్రాన్, జూన్ 2 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 కావడంతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల అధ్యక్షులు గడ్డి స్వప్న యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎంపీఓ, వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## సిఎస్ఐ చర్చిలో పరివర్తనపై అవగాహన సదస్సు



**తూప్రాన్, జూన్ 2 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రం లోని సిఎస్ఐ చర్చిలో పరివర్తన అవగాహన సదస్సును పాస్టర్ శ్రీనివాస్ గౌడ్ వివరించారు. ఇందులో భాగంగా మన శరీరం దేవుని ఆలయమై యున్నదని దేవుని ఆత్మ మనలోనే విలీనమై ఉన్నదని ఇలాంటి ఈ దేహాన్ని విశ్వాసియైన మానవుడు గుర్తించి జీవించాలని దేవునికి నిలయంగా ఉన్నా ఈమానవ శరీరము అనుసరించేవిధానాలునీతిపరమైనవిగా దేవునికి అనుకూలమైనవిగా ఉండాలని నేత్రాష, శరీరాశ, జీవపు డాంబములను త్రుణీకరించాలని నిన్నునీవు ఏ విధంగా ప్రేమించుకుంటున్నావో తోటి సహోదరులను గౌరవించాలని చర్చిలో దైవ సందేశాన్ని వివరించేటప్పుడు చిలిపి చేష్టలతో అల్లరితో ఉండరాదని, సమాధాన కర్తయైన యేసును పోలి ఆయన మార్గములను అనుసరించి నడవాలని వారి సందర్భంగా సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో పాస్టరేట్ ప్రెస్ బీటర్ ఇన్చార్జి పి. వీణవసంత కుమార్, ఇవాంజెలిస్ట్ ఆనందయ్య, విశ్వాసులు బెన్నీ, సంతోష్, ప్రవీణ్, సాయికుమార్, కిరణ్ మై, విశ్వాసులు, చిన్నారులు పలువురు పాల్గొని ప్రభువు ఆశీర్వాదం పొందారు.

## పూలే సేవాసమితి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం



**రామంతపూర్, జూన్ 2 (నిఘా న్యూస్):** మహాత్మా జోతి రావు పూలే సేవాసమితి ఆధ్వర్యంలో రామంతపూర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది విద్యార్థులు బలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర మహేందర్ ముదిరాజ్, ధీ టి మల్లయ్య నడిగొట్టిచంద్రం బుర్ర నరసింహమ్మ, లక్ష్మణ్, పూనమ్ చందు, వెంకటేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి డిసిసిబి బ్యాంక్ సేవలు

## గోడ పత్రికను ఆవిష్కరించిన ఫ్యాక్స్ చైర్మన్



**తూప్రాన్, జూన్ 2 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండల కేంద్రంలోని మెదక్ డిసిసిబి బ్యాంక్ జూన్ నెల మొత్తం ఇంటింటికి బ్యాంక్ అందించే సేవలపైన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లు బ్రాంచి మేనేజర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాలను, గోడ పత్రికలను తూప్రాన్ ఉమ్మడి మండలాల చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హెడ్ ఆఫీస్ సంగారెడ్డి వారి ఆదేశాల ప్రకారం జూన్ నెల మొత్తం ఇంటింటికి తిరుగుతూ బ్యాంక్ అందించే సేవలపైన అవగాహన కల్పిస్తూ సహకార సర్వేను చేస్తూన్నట్లు తెలిపారు. బ్యాంక్ అందించే ప్రస్తుత సేవలతో పాటూ, వారికి కావల్సిన ఇతర సేవలను కూడ ఇట్టి సర్వే రిపోర్ట్‌లో కాని లేక తమ అభిప్రాయలను అధికారుల ముందు తెలుపవచ్చునని, సేకరించిన అభిప్రాయలను పొందుపరిచి తదుపరి కార్యచరణ కోసం హెడ్ ఆఫీస్ సంగారెడ్డి పంపడం జరుగుతుందని తెలిపారు. దీనితో పాటు జూన్ నెలలో నూతన ఖాతా తెరవడం కాని డిపాజిట్ చేసినవారికి 2 లేదా 4 లక్షల వరకు ఉచిత భీమా సదుపాయంను సంవత్సరం పాటు ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పది సంవత్సరాలలోపు పిల్లలకు గాను సహకార బచ్‌పన్ భరోసా డిపాజిట్ స్కీంను నూతనంగా అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈనూతన డిపాజిట్ స్కీం ప్రత్యేకతలు 8 శాతం అధిక వడ్డీతో పాటూ 9 సంవత్సరాలలో మీరు డిపాజిట్ చేసిన మొత్తంనకు రెట్టింపు పొందవచ్చునని తెలిపారు. చిన్న మొత్తాల పొదుపులో భాగంగా లక్షాధికారి కండి స్కీంలో నెలకు 600 రూ.చెల్లించి లక్ష మెచ్యూరిటీ వచ్చే పథకం ఉంది అని తెలిపారు. పైన తెలిపిన కొత్త అవకాశాలను వినియోగించుకోవడంతో పాటు, ప్రజలందురు సర్వేకు సహకరించాలని ఈ సంధర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, బ్యాంక్ సిబ్బంది, సంఘ సిబ్బంది, ఖాతాదారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# పోలీస్ అకాడమీలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**రాజేంద్రనగర్, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అప్పా జంక్షన్ వద్ద ఉన్న రాజాబహాదూర్ పోలీస్ అకాడమీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ పరేడ్ ను అకాడమీ సుదర్శన సెర్మోనియల్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు.ప్రస్తుతం అకాడమీలో శిక్షణ పొందుతున్న ఎస్‌సీటీఎస్ఐలు పరేడ్ ను అద్భుతంగా నిర్వహించారు. పరేడ్ సెల్యూట్ కాంప్లిమెంట్స్‌ను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన, అభిలాషా బిష్ట్,ఐపీఎస్,అదనపు డీజీపీ డైరెక్టర్,ఆర్బీవీఆర్ఆర్ టీజీపీఏ స్వీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తమ గుర్తింపు స్వయం నిర్ణయం కోసం చేసిన కఠిన పోరాటాన్ని గుర్తించాలని శిక్షణ పొందుతున్న వారికి సూచించారు. 2014 లో తెలంగాణ రాష్ట్ర స్థాపన అనేది ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షలను నెరవేర్చిన చారిత్రాత్మక ఘట్టం అని చెప్పారు.ఆమెప్రస్తుతఅకాడమీ శిక్షణలో ఉన్న ఎస్‌సీటీఎస్ఐలు ఎస్‌సీటీపీసీలు (దాదాపు1400 మంది) పోలీస్ శాఖలో వారి సేవలను ఉపయోగించి తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని ప్రోత్సహించారు. మీ నైపుణ్యాలు, జ్ఞానం, అంకితభావం రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముఖ్యమైన పాత్ర పోషించ గలవన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డైరెక్టర్ సి.నర్మద, డిప్యూటీ డైరెక్టర్ పి.ఎస్.ఆర్. మూర్తి ఇతర సహాయ డైరెక్టర్లు, డిఎస్పీలు,ఇతర అధికారులు అకాడమీ ఫ్యాకల్టీ హాజరయ్యారు.

# ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి




జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

**శ్రీకాకుళం, జూన్ 2 (నిఘా న్యూస్):** జూన్ 4న ఎచ్చెర్ల శివాని ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ తెలిపారు.రెండు వేల మంది ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి కౌంటింగ్ విధులకు కేటాయించామని అన్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ అధికారికంగా ప్రారంభ మవుతుందని, ఆమదాలవలస నియోజకవర్గం నుంచి తొలి ఫలితం, చివరగా పాతపట్నం ఫలితాలు వెల్లడించే అవకాశం ఉందని చెప్పారు.కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కౌంటింగ్ కోసం 17 కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశామని,112 ఈవీఎంలను లెక్కించే టేబుళ్ళు,30 పోస్టల్ బ్యాలెట్ లెక్కించే టేబుళ్ళు ఉంటాయన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభం కాగా,అరగంట తర్వాత ఈవీఎంల లెక్కింపు జరుగు తుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, పోలీసు సిబ్బంది, ఏపీఎస్పీ, ఐటిబిపితో కలిపి మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తున్నామనితెలిపారు.ఆర్ఓ, ఏఆర్వో,అబ్జర్వర్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కౌంటింగ్ జరుగుతుందన్నారు. కౌంటింగ్ ఏజెంట్ ప్రాంగణంలోకి ప్రవేశించిన తర్వాత, కౌంటింగ్ ముగిసే వరకు ఉండవచ్చు.అయితేఒకసారివెళ్లిపోతేమళ్లీ లోపలికి అనుమతించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. మద్యం అమ్మకాలపై 24 గంటల నిషేధం జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక కౌంటింగ్ రోజున 24 గంటల పాటు మద్యం అమ్మకాలపై నిషేధం విధిస్తున్నట్లు, సెక్షన్ 144 అమల్లోకి వస్తుందని ఎస్పీ రాధిక పేర్కొన్నారు.అభ్యర్థులు, పార్టీలు ఎవరూ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించవద్దని, ఉల్లంఘించిన వారిని అదుపులోకి తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో 55 పికెట్స్ ఏర్పాటు చేశామని, నియోజకవర్గానికి మూడు చొప్పున క్వాట్ బృందాలు తిరుగుతాయని ఎక్కడైనా అలజడలకు పాల్పడిన వారిని ఈ బృందాలు అదుపులోకి తీసుకుంటాయని పేర్కొన్నారు. బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధమని, ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలో 4877 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసామన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, అదనపు ఎస్పి ప్రేమ కాజల్‌లు ఈ సమావేశంలో ఉన్నారు.

# కోరుట్లలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



**కోరుట్ల, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు,జువ్వడి కృష్ణ రావుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం,ప్రధాన కార్యదర్శి నజ్జు, కార్యదర్శులు మ్యాకల నర్సయ్య,ఎంబేరి సత్యనారాయణ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత,మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు వసీం,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్,కౌన్సిలర్ లు ఎంబేరి నాగభూషణం, ఎం.డి.అన్వర్, గుండోజి శ్రీనివాస్ లోకిని వెంకీ,పిఏసిఎస్ చైర్మెన్ ఎలిశెట్టి భూమారెడ్డి, నాయకులు శీలం వేణుగోపాల్, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు,బలిజ రాజారెడ్డి, సంగ లింగం,పన్నాల అంజిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు వోలపు రాజేష్,గడేల విజయ్,ముబీన్ పాషా, మహిళ నాయకురాలు సోగ్రాభి,జక్కుల ప్రసాద్,అక్బర్,పేట భాస్కర్, సదుల వెంకటస్వామి, పసుల కృష్ణప్రసాద్ తుపాకుల బాజన్న రియాజ్, కడకుంట్ల గంగాధర్ మొగిలి, రషీద్,సేనాపతిరాజ్,సుదవేని రవి గడేల అశోక్, చిట్యాల లక్ష్మణ్, చిట్యాల లక్ష్మీనారాయణ,ధనని లక్ష్మణ్, హన్మంత్ షాహిద్ మొహ్మద్ షేక్, గొల్లపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శంషాబాద్ టౌన్ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్ రూరల్ అధ్యక్షులు చంద్రారెడ్డి జడ్పిటిసి తన్వీరాజ్ ముదిరాజ్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఎంపీపీ శ్రీనివాస్ కౌన్సిలర్లు కే.శ్రీనివాస్ ప్రసాద్ హనుమంత శ్రీకాంత్ గౌడ్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

*–రాజేంద్రనగర్, జూన్ 2 (నిఘా న్యూస్):*

## సర్కిల్ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ

### జవాన్ నర్సింగ్ రావు, ఎస్ ఎఫ్ ఏ వంశీని సత్కరించి నగదు బహుమతి అందజేత



**ఉప్పల్, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఉదయం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ విషయాలు, తెలంగాణ అమరవీరుల త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా సర్కిల్ శానిటేషన్ సిబ్బందిలో అంకితభావంతో పనిచేయుచున్న జవాన్ నర్సింగ్ రావును, ఎస్ఎఫ్ఏ వంశీని శాలువాతో సత్కరించి ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల పారితోషికం అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ మిగతా వారంతా కూడా అంకితభావంతో స్ఫూర్తితో విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సర్కిల్ ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డిఓ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**తూప్రాన్, జూన్ 2 (నిఘా న్యూస్):** తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ డివిజన్ అధికారి జయచంద్ర రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గౌరవ వందనం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మనందరం గౌరవించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ ఆవిష్కరణలో మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ సంఘాల చైర్మన్లు, అధికారులు పాల్గొని విజయవంతం చేశారు.

## పేద కుటుంబానికి నిత్యావసరాలు



**కారేపల్లి, మే 2 (నిఘా న్యూస్):** కారేపల్లికి చెందిన సుతారి మేస్త్రి సయ్యద్ మై బలి సాహెబ్ ఇటీవల పక్షవాతం తో బాధపడుతున్న పరిస్థితి ఉండడంతో వారు పరిస్థితిని తెలుసుకొని షేక్ గౌస్ ద్దీన్ వారు కుటుంబానికి ధైర్యం కల్పించారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలని షేక్ గౌసుద్దీన్ నిత్యావసర సరుకులు బియ్యం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమా నాయకుడు డాక్టర్ సాధికాఅలీ ఎండి ఖైలియుల్లా ఖాన్ సోమందల నాగరాజు సద్దాం హుస్సేన్ అబ్దుల్ వాహెబ్ పాష ఫిరోజ్ పాష ముస్తాక్ సోను మోసిన్ కొడివేలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన వెంకటేష్ మహారాజ్



**తాండూరు, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ మహారాజ్ బషీరాబాద్ మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అని అమరవీరుల త్యాగాలను కొనియాడారు. అందరూ కలిసి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అడ్డగూడూరు, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన అడ్డగూడూరు బీజేపీ మండల అధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి మాజీ అధ్యక్షులు ఇమ్మానియేల్ ఉపాధ్యక్షులు ఏనుగు బీరుమల్లు, కుమారస్వామి, నవీన్ చారి, గూడా అవిలయ్య, దేశబోయిన నాగరాజు, ఏనుగు బాలు,కూరాకుల యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో కాంగ్రెస్ నేతల నివాళులు



**అడ్డగూడూరు, జూన్ 2 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మంటిపల్లి గంగయ్య.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ బోడ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కోడమర్తి జలంధర్, గజ్జి రామచంద్రు,బోడ శీను,జూలూరి వెంకటమల్లు,గోలి నర్సయ్య, బోడ సత్తయ్య, కోటమర్తి చిన్న మల్లయ్య, లక్ష్మయ్య, నిమ్మల రాకేష్, మిట్టగడుపుల మహేష్, మిట్టగడపల సైదులు, మంటిపల్లి మహేందర్, నిర్మల శివకుమారు, రోడ్డ బిక్షం, ఉడుగు పరశు రాములు, రోడ్డ వెంకన్న, షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డలో కార్పొరేటర్ రజిత రెడ్డి నివాళులు



**ఉప్పల్, జూన్ 2 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలను పురస్కరించుకుని ఉప్పల్ బీరప్పగడ్డ లోని గ్రంథాలయంలో కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యశోద, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అమరులకు నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్





**వేములవాడ, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అనంతరం బ్రిడ్జి వద్దనున్న అమరవీరుల స్థూపానికి కౌన్సిలర్లు నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో కమిషనర్, వైస్ చైర్మన్, సెస్ డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు కోఆప్షన్ సభ్యులు,నాయకులు,పట్టణ ప్రముఖులు అధికారులు, మున్సిపల్, సెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ సేన నూతన కార్యవర్గం



**వలిగొండ, జూన్ 2 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో జై భీమ్ సేన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సంగిశెట్టి సుందర్ రావు. అధ్యక్షులుగా వల్లమల్ల రత్నయ్య, ఉపాధ్యక్షులుగా కట్ట సురేష్, వల్లమల్ల రాజేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి విజయకుమార్, ఆర్గనైజర్ సెక్రటరీగా నీలం నరేందర్, సహాయ కార్యదర్శులుగా సంగిశెట్టి రమేష్, ఎర్ర మత్సగిరి, కోశాధికారిగా వల్లమల్ల మత్స్యగిరి, సాంస్కృతిక కార్యదర్శి నీలం నరేష్, గేమ్స్ సెక్రెటరీగా నీలం కుబులు, మీడియా ప్రతినిధిగా సంగిశెట్టి ఉపేందర్, కమిటీ కార్యవర్గ సభ్యులుగా సంగిశెట్టి ప్రభాకర్, ఎర్ర శ్రీను, వల్లమల్ల సైదులు, వల్లమల్ల రమేష్, కమిటీ సలహాదారులుగా రావుల ఎల్లయ్య, సంగిశెట్టి దేవదాస్ వల్లమల్ల రఘుపతి, సంగిశెట్టి రాములు వల్లమల్ల స్వామి, సంగిశెట్టి నర్సింగరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# పెబ్బేరులో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**పెబ్బేరు, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెబ్బేరు మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీ, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, తెలంగాణ తల్లి,జాతీయ నాయకుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో మండల పరిషత్ కార్యాలయంలో సింగిల్ విండో కార్యాలయంలో ఆయా అదికారులు జెండాను ఎగురవేశారు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి,అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం పెబ్బేరు పట్టనంలోని సుభాస్ చంద్రబోస్ చౌరస్తాలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాటాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి ఉద్యమకారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారుల ఆకాంక్ష కారణంగా నెరవేరిందని, తెలంగాణ ఏర్పాటై పది సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించుకోవడం మంచి పరిణామమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాదిస్తుందని వారు పేర్కొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**వలిగొండ, జూన్ 2 (నిఘా న్యూస్):** భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని లలిత కలెక్షన్ దగ్గర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించి, జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణకు సహకరించిన అప్పటి ఎన్డీఏ ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్ ని, అమర వీరులను స్మరించుకుని వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, సీనియర్ నాయకులు శీలోజు శ్రీరాములు, కనతాల అశోక్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు గంగదారి దయాకర్, కోశాదికారి అప్పిషెట్టి సంతోష్,మండల కార్యదర్శి మైసొల్ల మచ్చగిరి, బీజేవైఎం మండల అధ్యక్షులు మంధాడి రంజిత్ రెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బంగమట్ల మహేశ్, బీజేవైఎం జిల్లా నాయకులు దంతూరి అరుణ్, ఓబీసీ మోర్చా మండల నాయకులు పాతకోట నరేష్, పిట్టల రాజు,మాటురి శివ, నాగేల్లి పాండు, ఎల్లంకి మురళి, ఎర్రబోలు జంగయ్య, బర్ల మల్లేశం,రాపోలు ఆంజనేయులు, విఘ్నేష్,కీర్తి వెంకటేశం, అనిల్ రెడ్డి, రేగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు వెలకట్ట లేనివి



### తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాంటెకర్ మధుమోహన్

**పహాడీషరీఫ్, జూన్ 2 (నిఘా న్యూస్):** అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాంటెకర్ మధుమోహన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. మొదటగా పతాకావిష్కరణ చేశారు. అనంతరం అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఆంధ్ర ప్రాంతం నుంచి వేరుపడి స్వతంత్ర తెలంగాణగా ఉంటున్నామంటే అది తెలంగాణ కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలు అర్పించిన వీరుల వల్లనే అని అన్నారు. అటువంటి వీరుల త్యాగాలు వృధా కామన్నారు. వారిని తమ మనసులో నిరంతరం స్మరించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట్రావు, మేనేజర్ పర్వతాలు, సీనియర్ అసిస్టెంట్లు వెంకటేష్, జంగయ్య టిపిఎస్ వెంకట రఘునాథ్, కౌన్సిల్ సభ్యులు బోధ యాదగిరి రెడ్డి, శివకుమార్ గౌడ్, రాజమౌని రాజు ముదిరాజ్, బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్, బదావత్ రవి నాయక్, రెడ్డి గళ్ళ సుమన్, జాపాల భావన సుధాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో ఘనంగా దశాబ్ది వేడుకలు




**మేడిపల్లి, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ సూచనలతో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డిఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నగర పరిధిలోని సాయి సురక్ష వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, స్వరాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజలసహకారంతో దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎంతో మంది త్యాగాలకోర్చి సాధించుకున్న తెలంగాణలో సమాజ ప్రగతి, సంక్షేమమే లక్ష్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన నిజమైన ప్రజా సంక్షేమ పాలన స్ఫూర్తితో పదేండ్ల పాటు ప్రజల భాగస్వామంతో సాధించిన ప్రగతిని ప్రజాసంక్షేమాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్, ఆంజనేయులు, బాలరాజు, వెంకన్న, యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి, శంకర్ రావు, మల్లం వెంకట్ గౌడ్, వరికల శ్రీనివాస్, చిర్ర సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరులకు ఉప్పల్ ఎమ్మెల్యే నివాళులు



**మల్లాపూర్, మే 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసి ప్రాణ త్యాగాలు చేసిన అమరులను స్మరిస్తూ, మల్లాపూర్ చౌరస్తాలోని అమరవీరుల స్మారక స్థూపానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ్ గౌడ్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కార్పొరేటర్లు కార్పొరేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.**

*–రాజేంద్రనగర్, 2 (నిఘా న్యూస్):*





**రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న దృశ్యం**

**రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్కిల్ పరిధిలోని కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జెండా వందనం చేసిన మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులు కార్యకర్తలు.**

*–రాజేంద్రనగర్, జూన్ 2 (నిఘా న్యూస్)*

## దుండిగల్ లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు



**కుత్బుల్లాపూర్, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం దుండిగల్ మునిసిపల్ కార్యాలయం లో జెండాను ఆవిష్కరించిన దుండిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ ఎంఆర్వో సయీద్ అబ్దుల్ మతిన్ కౌన్సిలర్ భారత్ కుమార్ సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు బాల క్రిష్ణ నాయకులు మేనేజర్ నరసింహ మునిసిపల్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవం



**తాండూరు, జూన్ 2 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ఎంపీపీ కరుణ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేష్, జాతీయ జెండాను ఎగురవేశారు, అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఒకరికి ఒకరు రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల అభివృద్ధి అధికారి రాఘవులు, మండల పంచాయతీ అధికారి ఎం.రమేష్, మండల కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



**లవల్ల గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం**

*–తాండూరు జూన్ 2 (నిఘా న్యూస్):*



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాదులోని అసెంబ్లీ, శాసనమండలిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

*-హైదరాబాద్, జూన్ 2 (నిఘా న్యూస్):*

## ముసారాంబాగ్ లో కార్పొరేటర్ నివాళులు



**ముసారాంబాగ్, జూన్ 2 (నిఘా న్యూస్):** ముసారాంబాగ్ డివిజన్ పరిధిలో డివిజన్ బిజెపి కార్పొరేటర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కొనియాడారు.

## కుర్మగూడలో జెండా ఎగరవేసిన సహదేవ్ యాదవ్




**కుర్మగూడ, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కుర్మగూడ డివిజన్ అధ్యక్షులు బండ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నిరంజన్ యాదవ్, శ్రీనాథ్, మహేశ్వర, సుధీర్, శ్రీకాంత్ రెడ్డి, ఉగాది మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 2 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007వ సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. దాదాపు 18 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయని పాఠశాలలో గడిపిన ఆనాటి మధుర జ్ఞాపకాలను సంతోషంగా తలచుకొంటూ గడిపారు పూర్వ విద్యార్థులు. జింక నరేష్ ముదిరాజ్ , బత్తిని జయంత్ గౌడ్, రాజశేఖర్ గౌడ్ , శివ గౌడ్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక వేడుకను ఘనంగా నిర్వహించారు.

## మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం: వైవి సుబ్బారెడ్డి



**విశాఖపట్నం, జూన్ 2 (నిఘా న్యూస్):** ఎగ్జిట్ పోల్స్ ని పరిగణలో కి తీసుకో వాల్సిన పనిలేదని వైసీపీ రాజ్యసభ సభ్యుడు ఉత్తరాంధ్ర జిల్లా ఇన్చార్జ్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం విశాఖకు చేరుకున్న సుబ్బారెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాల వల్ల మళ్ళీ మేమే అధికారంలోకి వస్తామన్నారు. ఇంకా 36 గంటలు ఆగితే సరైన ఫలితాలు విడుదల అవుతాయని ఆయన తెలిపారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సీనియర్ నాయకులు, నాయకులు, యువనాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

*-ముస్తాబాద్, జూన్ 2 (నిఘా న్యూస):*

# సోనియా గాంధీ కరుణతోనే రాష్ట్ర ఆవిర్భావం

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



**మల్కాజిగిరి, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ తల్లి సోనియా గాంధీ కరుణతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మల్కాజిగిరి మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. ఆదివా రం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి హజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి పాలా భిషేకం చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు నయీమ్ ఖాన్, మోహన్ రెడ్డి, రఘుయా దవ్, ములుగు శీను, రాం దాస్ సంతోష్ ముదిరాజ్, మోతే సాయికుమార్, కొలుముల లక్ష్మణ్ రావు, చంద్రశేఖర్, లతాచంద్ర కాంత్, తరుణ్, పార్థ సారథి, రాజు, ఇస్తారి, శంకర్, కృష్ణం రాజుతో పాటు పలువురు ఉద్యమ కారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు, వెంకటేశ్ యాదవ్, జి.ఎన్.వీ.సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, బి.కే.శ్రీనివాస్, పిట్టల శ్రీని వాస్, కొండగౌడ్, నరేందర్ గౌడ్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్య క్షులు జీడి సంపత్ గౌడ్ ఉమేష్ సింగ్, వైనా ల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, కుట్టి శ్రీనివాస్ యాదవ్, ప్రభా వతి, అర్వరాజు, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, సుమలత యాదవ్, పుష్పలత, కనక లక్ష్మి, పిట్టల నాగరాజు, ఫరీద్ ఫారుక్, గఫూర్ వెంకు తదితరులు పాల్గొన్నారు.

### స్వేచ్ఛాయుత తెలంగాణ..

# నిర్మాణంలో భాగస్వామ్య మవుదాం



### సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావోత్సవాలు

**కొత్తగూడెం, జూన్ 2 (నిఘా న్యూస్):** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అలాంటి తెలంగాణ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో అయన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో, నేటి తెలంగాణ రాష్ట్ర పోరాటంలో మృతిచెందిన అమరులకు ఘన నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ స్వేచ్ఛలేని నిర్బంధాలతో కూడిన పాలన సాగిందని అన్నారు.కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, ఉద్యోగులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడమే నేరంగా ప్రభుత్వాల పనితీరు కొనసాగిందన్నారు.ప్రజాస్వామ్యం ఖూనీ చేయబడిందని, పరిస్థితిల్లో మార్పురాకుంటే ఉద్యమాలే ఆయుధంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రం కోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐ అని ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐనేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో ఆ ఉద్యమ ఫలాలను ప్రజల దరిచేర్చే విధంగా ఉద్యమాలతో ప్రభుత్వాలపై వత్తిడి చేసే భాద్యతను సిపిఐ స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, నాయకులు పిడుగు శ్రీనివాస్ యూసఫ్, ధర్మరాజు నాయకులు నేరెళ్ల రమేష్, బత్తుల సురేష్, భాగ్యలక్ష్మి, మేదిని లక్ష్మి, కాటూరి రాము, లక్ష్మీనారాయణ, పుణ్ణంసింగ్, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# నేషనలిస్ట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎజాజ్



### రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ జాదవ్

**హైదరాబాద్ జూన్ 2 (నిఘా న్యూస్):** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎజాజ్ భాయ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అంజుమ్ బేగంలకు నియామక పత్రం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ జాదవ్ అందజేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటిలను అమలు చేయాలని సునీల్ జాదవ్ డిమాండ్ చేశారు. అమరుల కుటుంబాలకు న్యాయం చేయాలని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. అమరుల కుటుంబాలకు న్యాయం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే సహించేది లేదన్నారు. పెద్ద. ఎత్తున ఉద్యమం చేవడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో తమ పార్టీని మరింతగా బలోపేతం చేసి వచ్చే అన్ని ఎన్నికలు జిహెచ్ఎంసి, స్థానిక సంస్థలు, జెడ్పిటిసిలలో పోటి చేస్తామని చెప్పారు. ఏజాజ్ మాట్లాడుతూ జంట నగరాల్లో పార్టీ పటిష్టత కోసం కృషి చేసి జిహెచ్ఎంసిపై జెండాను ఎగర వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మైనార్టి విభాగం అధ్యక్షుడు మహ్మద్ పాషా, నాయకులు షేక్ అబ్దుల్, మహ్మద్ భాషాదాతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలకు కరీంనగర్ జేఏసీ నేతలు



**కరీంనగర్, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా నుండి కరీంనగర్ జేఏసీ కన్వీనర్ జక్కోజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాల నుండి జేఏసీ నాయకులు తెలంగాణ ప్రభుత్వం పిలుపుమేరకు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ జక్కోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా, గత ప్రభుత్వం ఇదివరకు జేఏసీ నాయకుల్ని విస్మరించింది. తెలంగాణ రాకముందుకు పొలిటికల్ జేఏసీ ప్రొఫెసర్ కోదండరాం పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమ సమయంలో జిల్లా స్థాయిలో గాని మండల స్థాయిలోని గ్రామస్థాయిలో గాని ఉద్యమాన్ని తీవ్రతను చేసి రాష్ట్ర సాధన దిశకు ముందడుగు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని సబ్బండ వర్గాల జనుల ఏక తటి పై తెచ్చి రాష్ట్ర సాధనకు కృషి చేశారు .కానీ గత ప్రభుత్వం ఈ జెఏ సి నాయకుల్ని పట్టించుకోలేదు. 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11 సంవత్సరాల పెడుతున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు గుర్తించి దశాబ్ద ఉత్సవాలకు ఆహ్వానం పంపడం ఎంతో సంతోషకరమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు ముక్కెర రాజు, కోటేశ్వర్, మానకొండూరు నియోజకవర్గ అధ్యక్షులు గుడిపాటి రమణారెడ్డి, వివిధ నియోజకవర్గ అధ్యక్షులు, మానకొండూరు మండల జేఏసీ కన్వీనర్ రాయికంటీ కుమార్, కో కన్వీనర్లు మొగ్రి శ్రీనివాస్, కళ్లెం అనిల్ కుమార్, వివిధ మండల కన్వీనర్లు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్ జనరల్ ఆస్పత్రిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

*-వికారాబాద్, జూన్ 2 (నిఘా న్యూస్):*

## సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం



**వలిగొండ, జూన్ 2 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, జెండా ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లంకి మహేష్,సిపిఐ నాయకులు బొడిగే సుదర్శన్,చొప్పరి వెంకటేష్,సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరులకు తోట లహరి నివాళులు



**వేములవాడ, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేములవాడలో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనకై అమరులైన అమర వీరులకు నివాళులు అర్పించిన అనంతరం తోట లహరి మాట్లాడుతూ ఎంతో మంది ఉద్యమ కారుల ఆత్మబలిదానంతో తెలంగాణ సాకారం అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరితో పాటు మహిళ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నాగార్జున సాగర్, జూన్ 2 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ దండు శ్రీనివాస్ తో కలిసి చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నందికొండ మున్సిపాలిటీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నాగార్జున సాగర్ లో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్థానిక పోలీసు స్టేషన్ లో సి.ఐ.బిసన్న జెండా ఆవిష్కరించగా ఎన్ఎస్పి కార్యాలయంలో ఎస్ ఈ నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి, కౌన్సిలర్లు తిరుమల కొండ మోహనరావు ఈర్ల రామకృష్ణ రమేష్ జీ, మంగ్తా నాయక్ నిమ్మల ఇంద్ర గౌడ కాంగ్రెస్ నాయకులు ఆదాసు విక్రమ్,మోహన్ నాయక్, మున్సిపల్ వార్డు అధికారులు మెప్మా ఆర్. పి.లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకలు




**భువనగిరి, జూన్ 2 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భాంగా భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో జాతీయ జండా ఆవిష్కరించి, భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలలో పాల్గొని అనంతరం భువనగిరి పట్టణంలో అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉద్యమ కారుడిని సన్మానించిన మైనంపల్లి



**అల్వాల్, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆల్వాల్ మెయిన్ రోడ్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ కారుడు బి.నాగేశ్వర్ రావును ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమాని కి మల్కాజిగిరి నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి లోకసభ నియోజకవర్గం ఇన్చార్జి మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై బి.నాగేశ్వర్ రావును శాలువాతో ఘనంగా సన్మానించి, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినో త్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా మైనంపల్లి హన్మంత రావు మాట్లాడుతూ తె లంగాణ ఉద్యమ కారుల పోరాటం, వారి త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ అధి నేత్రి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని తెలిపారు.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీలో చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ వైస్ చైర్మన్ గోపాల విజయ్ బాబుతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కమీషనర్ ప్రవీణ్ రెడ్డి కౌన్సిలర్లు దుర్గేష్ యాదవ్ లక్ష్మి ప్రవళిక కిరణ్ లంకల పద్మ వీర రెడ్డి కూతాడి నరేష్ శివారెడ్డి సునీత గణేష్ యాదమ్మ కోప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

*-రాజేంద్రనగర్, జూన్ 2 (నిఘా న్యూస్):*

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి కౌన్సిలర్లు వడ్డేపల్లి విద్యావతి పసుల రాజేందర్ దండెం కృష్ణారెడ్డి తొండపు రోహినీ రెడ్డి, పాశం అర్చన చెవుల హరిశంకర్ కందాడ అనుపమ కో ఆప్షన్ సభ్యులు చర్లపల్లి శంకరయ్య గౌడ్ ఎండి కలీం మున్సిపల్ డి ఈ ఈ శివానందం మేనేజర్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్లు హరికుమార్ అశోక్ సానిటరీ ఇన్స్పెక్టర్ దశరద వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెస్ట్ శ్రీకృష్ణ నగర్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మల్కాజిగిరి, జూన్ 2 (నిఘాన్యూస్):** మల్కాజి గిరి డివిజన్ పరిధిలోని వెస్ట్ శ్రీకృష్ణ నగర్‌లో ఆదివారం కాలనీ వాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సంద ర్భంగా తెలంగాణ అమర వీరుల పోరాటాలను, ప్రాణత్యాగాలను ఆయన స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బాల బాలికలు నృత్య ప్రదర్శన,గీతాలాపన ఆహుతులను ఆకట్టు కుంది. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు రామకృష్ణ, శ్రీనివాస్, బాల కృష్ణ, రాజేశ్వరి,శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ విగ్రహానికి నివాళులు



**మేడ్చల్, జూన్ 2 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రాహముకు పూల మాల వేసి నివాళలు అర్పించిన బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో మలి తొలి దశలో అత్యధికంగా పోరాటం చేసిన ఉద్యమ కారులు ప్రొఫెసర్ జయశంకర్ అటు వంటి ఎంతో మంది జీవితాల త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పాటు అని అన్నారు.తెలంగాణ ఏర్పడి పది వసంతాల కేసీఆర్ పాలనలో ఇంతవరుకు అమరా వీరుల కుటుంబాలకు ఎటువంటి న్యాయం జరగలేదని ఇక నైనా కాంగ్రెస్ ప్రభుత్వములో అమర వీరుల కుటుంబాలకు న్యాయం జరగాలి అని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు జకట ప్రేమ్ దాస్ మేడ్చల్ మున్సిపల్ బీజేపీ ప్రధాన కార్యదర్శి, సాయి బీజేపీ సీనియర్ నాయకులు, ఈశ్వర్ కురుమ బిజెపి ఓబీసీ మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి, సురేష్ బూతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## హరికృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ధర్మపురి, జూన్ 2 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన బెక్కం హరికృష్ణ తండ్రి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హరికృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. హరికృష్ణకు మనోధైర్యాన్ని నింపి ఎల్లవేళలా కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వెల్గటూర్ మండలం కప్పరావు పేట గ్రామానికి చెందిన గంధ్ర వేంకటేశ్వర్ రావు తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విప్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# విషం తాగుతున్నాము నిమిషం ఇటు చూడండి

- బాగ్ అంబర్ పేట్ లో తీవ్రమైన కలుషిత నీటి సమస్య
- పట్టించుకోని జలమండలి అధికారులు



**బాగ్ అంబర్ పేట్, జూన్ 2 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ స్ట్రీట్ నెంబర్ 15, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న వీధిలోని పలు ఇండ్లలో గత మూడు నెలలుగా కలుషిత నీరు సరఫరా అవుతున్న జలమండలి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక మహిళలు ఆరోపిస్తున్నారు. వాసనతో కూడిన కలుషిత మైన మురుగునీరును బస్తీలోని పిల్లలు, పెద్దలు సేవించి వాంతులు, విరోచనాలతో ఆసుపత్రుల పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కలుషిత నీటిని సేవించి చాలామంది చిన్నపిల్లలు చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, పిల్లల కాళ్లకు,చేతులకు దురదలు వస్తున్నాయని వారు వాపోయారు. నల్లాల్లో వస్తున్న నీరు కనీసం బట్టలు ఉతకడానికి కూడ పనికి రావడం లేదని వారంటున్నారు. దీంతో గత రెండు నెలలుగా తాము డబ్బులు పెట్టి బయట నుంచి మినరల్ వాటర్ ను కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయమై స్థానిక అడిక్ మెట్ సెక్షన్ జలమండలి మేనేజర్ మాజిద్ దృష్టికి తీసుకుని వెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వారు అంటున్నారు. తాము ఫిర్యాదు చేసినప్పుడల్లా వచ్చి చూస్తున్న జలమండలి అధికారులు, సిబ్బంది సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. దీంతో తాగు నీటి కోసం తాము పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి దృష్టికి తీసుకుని రాగా, సమస్యను వెంటనే పరిష్కరించాలని జలమండలి డీజీఎం మేనేజర్లను ఆదేశించిన వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మహిళలు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో తాము ప్రతినెల నల్ల బిల్లులు చెల్లించి కూడా కలుషిత నీటిని తాగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఒక నెల నల్లా బిల్లు చెల్లించకపోతే, కనెక్షన్ కట్ చేస్తున్న జలమండలి అధికారులు తమ సమస్యను మాత్రం పరిష్కరించలేక పోతున్నారని మహిళలు ఆరోపించారు. ఇప్పటికైనా జలమండలి ఉన్నతాధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి తమ కాలనీలో కలుషిత నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# జయశంకర్ చిత్రపటానికి నివాళులు

### అమరుల త్యాగ ఫలితమే రాష్ట్ర అవతరణ వేడుకలు



**సిద్దిపేట, జూన్ 2 (నిఘా న్యూస్):** 13వందల మంది ప్రాణత్యాగఫలమే నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రవీంద్ర నగర్ మాజీ సర్పంచ్ వారి లింగరావు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, కొండపాక మండల పరిషత్ కార్యాలయం ముందు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ తల్లి, జయశంకర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి, జెండా ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండపాక కాంగ్రెస్ పార్టీ ఎంపిపి మంచాల అనసూయ కనకరాములు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా కొండపాక సర్పంచ్ చిట్టి మాధురి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగరావు మాట్లాడుతూ ఎన్నో దశబ్దల తెలంగాణ ప్రజల కళను నెరవేర్చిన సోనియా గాంధీకి రాష్ట్ర ప్రజలందరు ఋణపడి ఉన్నామని అన్నారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేస్తే రెండు రాష్ట్రాలలో అధికారం కోల్పోతుందని తెలిసి కూడా నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్వార్థంతో వచ్చే అధికారం ముఖ్యం కాదని ప్రజల ప్రాణాలు ముఖ్యమని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీని మరచిన బీఆరెస్ ప్రభుత్వం ఇప్పుడు మొసలి కన్నీరుతో అమరుల స్థూపాలవద్ద కొవ్వొత్తిలు వెలిగించి సవతి తల్లి ప్రేమ చూపించడం సిగ్గుచేటని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం,యువజన విభాగం అధ్యక్షులు పర్శరాములు, ఎస్సి సెల్ అధ్యక్షుడు కోమ్ము మల్లికార్జున్, ఎంపీటీసీలు లక్ష్మి, అంజనేయులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధి రమేష్,మాజీ ఉప్ప సర్పంచ్ భాస్కర్, సీనియర్ నాయకులు హెూటల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంబర్ పేట డివిజన్ కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకుడు ఖైరతాబాద్ జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఎండి.యాసిన్షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చెన్నారెడ్డి నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, మహిళ నేతలతో కలిసి యాసిన్ షరీఫ్ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ కృతజ్ఞతలు తెలిపి ఉద్యమకారుడు బోయ వెంకటరమణ, ఉస్మానియ ఉద్యమ నాయకుడు ఎండి అలీమ్, వరంగల్ జిల్లా ఎంపీపీ, ఉద్యమ నాయకురాలు మేడి రామ దేవి లను యాసిన్ షరీఫ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ కుమార్, బి వి రమణ, ఎండీ, అలీ ,మేడి రామ దేవి, వీరన్న నాయక్, నిజామొద్దీన్, బాసిత్, ఖాజా, హమీద్, జలీల్ భాయ్, సరోజమ్మ, నూరి, మాలాన్, మంగ, సుజాత, రాణి, స్వప్న, షబానా అస్మా, తదితరులు పాల్గొన్నారు. అంబర్ పేట్ జూన్ 2 (నిఘా న్యూస్)

# వైసిపి నేతలతో ఘర్షణ పడకండి

### పోస్టల్ బ్యాలెట్ ఏజెంట్ల శిక్షణ శిబిరంలో టిడిపి నేతలు



**తిరుపతి, జూన్ 2 (నిఘా న్యూస్):** పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు సమయంలో ఏజెంట్లు అందరూ ఎన్నికల అధికారి ఆదేశాలను అనుసరించాలని గల నరసింహ యాదవ్ అన్నారు. స్థానిక శ్రీకాళహస్తి నియోజకవర్గం-రేణిగుంట వై.కన్వన్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ జోన్, పోస్టల్ బాలెట్ కౌంటింగ్ ఏజెంట్ శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథులుగా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహ యాదవ్, జోన్ కో ఆర్డినేటర్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ పోస్టల్ బాలెట్ కౌంటింగ్ నకు పాల్గొనే వారు నిబద్ధతతో ఎలక్షన్ కమీషన్ ఆదేశాలకు కట్టుబడి వ్యవహరించాలని సూచించారు. వైసిపి వారు రెచ్చగోట్టే పరిస్థితులను కల్పించినా ఓపికతో జరగాల్సిన ఓట్లు లెక్కింపుపై దృష్టి సారించాలని తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు మనం కారణ భూతులు కాకూడదని,దానివల్ల మనకు నష్టంవాటిల్లే ప్రమాదం కొని తెచ్చుకోకూడదని హెచ్చరించారు. మనపార్టీ విజయం తథ్యమని తెలిసిన అధికారపార్టీ మనపై దౌర్జన్యకర పరిస్థితులు కల్పించేవిధంగా ఎన్నో కుయుకుయుక్తులతో మనపై నేరాలను మోపి కౌంటింగ్ హాలునుండి మనల్ని బయటకు పంపే ప్రయత్నాలు చేసితద్వారా వాళ్ళు లబ్దిపొందేప్రయత్నాలకు మనం అవకాశం ఇవ్వరాదని సభ్యులనుకోరారు, ఓటువేసినబాలెట్ పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం, ఏదైనా తప్పిదాలుంటే ఆర్.ఓకి మాత్రమే తెలియపరచి నివృత్తి చేసుకోవాలే తప్ప అధికారపార్టీ సభ్యులతో ఘర్షణ పడకండి అనిసూచించారు. ఈ శిక్షణా శిబిరానికి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు సి.ఆర్.రాజన్. రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్. రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, నెల్లూరు నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, సత్యవేడు పరిశీలకులు చౌదరి, పులివర్తి సుధారెడ్డి. టిడిపి తిరుపతి పార్లమెంట్, కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరాచారి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల పోస్టల్ బాలెట్ కౌంటింగ్ ఏజెంట్లు,పాల్గొన్నారు.

## దశాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ భవన్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి, అమరులకు శ్రద్ధాంజలి ఘటించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

### ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య



**పెద్దపల్లి, జూన్ 2 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలు ప్రజల సొమ్ముతో నడుస్తున్నాయని, తల్లిదండ్రులు కష్టించి సంపాదించిన వేలాది రూపాయల డబ్బులు వృధా చేసుకోకుండా పిల్లలకు ఉచిత నాన్యమైన విద్యను అందించే ఎస్సీ కాలనీ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాలలోనే వారిని చేర్పించాలని కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రుల్ని కోరారు. ఆదివారం ఆయన పాఠశాలలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం పాఠశాల చైర్మన్, టీచర్లతో కలిసి ఆయన బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడీడు పిల్లల ఇండ్లకు వెళ్లి ఆయన ఎస్సీ కాలనీ పాఠశాల ప్రత్యేకతలను వివరిస్తూ పిల్లల్ని పాఠశాలలో చెప్పించాల్సిందిగా కోరారు. అనంతరం ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలందరినీ చేర్పించి ఉచిత విద్యా సౌకర్యాలను పొందాలన్నారు. తల్లిదండ్రులు ఇతర పాఠశాలల మోజులో పడి తమ కష్టార్జితాన్ని వృధా చేసుకోకూడదని, ఫీజుల రూపంలో ప్రతి ఏటా చెల్లించే లక్షలాది రూపాయల్ని బ్యాంకులో పిల్లల పేరున జమ చేయాలని ఆయన సూచించారు. సకల సౌకర్యాలతో పాటు, అందమైన, ఆకర్షణీయమైన పక్కా భవనాలు కలిగిన ఎస్సీ కాలనీ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒత్తిడిలేని నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలాన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లల్లో విలువలతో కూడిన విద్యను అందించి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, ఉన్నత వ్యక్తిత్వం కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్నామన్నారు. తమ పిల్లల్ని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదివించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ ఓరుగంటి శ్రీజ, టీచర్లు ఎడ్ల విజయలక్ష్మి, చెన్నూరి భారతి, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో రాష్ట్ర అవతరణ వేడుకలు



**దేవరుప్పుల, జూన్ 2 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన ఎస్సై చెన్నకేశవులు.వారితో పాటు ఏఎస్ఐ సదానందం,సిబ్బంది శ్రీనివాస్ యాకుబ్, అశోక్ భాస్కర్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ హయంలో.. కలలు కలలుగానే మిగిలాయి

### రాష్ట్ర అవతరణ వేడుకల్లో రామసహాయం, రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్సేనని, ఆనాడు తెలంగాణ కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేసుకుంటూ ఉంటే చలించిపోయి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో రాయల నాగేశ్వరరావు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎగుర వేశారు.ఈ సందర్భంగా ఖమ్మంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్కంటే ఒక్క కల కూడా నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని వర్గాల వారి కలలు కలలుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న ఈ తెలంగాణలో వాటన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, కార్పొరేటర్లు దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, రఫీదా బేగం, నాయకులు ముస్తఫా, కొప్పెర ఉపేందర్, మందడపు తిరుమలరావు, కృష్ణమూర్తి, మియాభాయ్, కొంగర జ్యోతిర్మయి, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మట్టె గురవయ్య, మాదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకట్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జూకూరి గోపాలరావు, బారి వీరభద్రం, ఇంటూరి పుల్లయ్య, చంద్రమోహన్, వెంకటరత్నం, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, బోడా శ్రావణ్, తమ్మినేని నవీన్, ఏనుగు మహేష్, ఉత్తేజ్, స్వరూప, శ్రీ కళా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, తిరుపతమ్మ, వేములసీత, చంద్రు నాయక్, కానుగుల రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, తాళ్లూరి రాము, జిలానీ, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, తోట ప్రసాద్, రమాదేవి, ఎయిర్ టెల్ నరసింహారావు, ఎ.వి.నాగేశ్వరరావు, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**దేవరుప్పుల, జూన్ 2 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాల యం ఆవరణలో దేవరుప్పుల మండల బిజెపి అధ్యక్షుడు కాసాని సత్తయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి.పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్,మండల ప్రధా కార్యదర్శి నరసింహ చారి,తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జాతీయ జండాను తలకిందులుగా ఎగిరేసిన పాఠశాల సిబ్బంది. ఈ దృశ్యం నిఘా కెమెరాకు చిక్కింది.

*-ముస్తాబాద్, జూన్ 2(నిఘా న్యూస్):*

## డీసీఎం ఢీ కొనడంతో యువకుడి మృతి



**పెబ్బేరు, జూన్ 2 (నిఘా న్యూస్):** డీసీఎం బైక్ ను ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. తన పొలం పని నిమిత్తం ట్రాక్టర్ మాట్లాడి వస్తానని తన టీవీఎస్ స్పోర్ట్స్ బైక్ ముందు వెళ్తున్న బైకును డీసీఎం వ్యాను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టీవీఎస్ ఎక్సెల్ బైక్‌పై ప్రయాణిస్తున్న కురుకుంట్ల ఆనంద్ సాగర్ (35)కు బలమైన తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం పెబ్బేర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తీసుకుపోతుండగా మార్గమధ్యలో మరణించాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**పెద్దపల్లి, జూన్2 (నిఘా న్యూస్):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మండలంలోని పలుచోట్ల లక్ష్మీ పురం గంగారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ జాహీద్ పాష తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ జరిపించి జాతీయగీతం పాడి కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ జాహీద్ పాష, సిబ్బందితో పాటు ఎంపీపీ సంపత్, జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, పందిళ్ళ ఎంపిటిసి రావి సదానందం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి ఉద్యోగులు పునరంకితం కావాలి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



**శామీర్‌పేట, జూన్ 2 (నిఘా న్యూస్):** దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడానికి అందరూ కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కీసరలోని అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ గావించి,పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయ్యాయని 11వ సంవత్సరంలోకి అడిగిడుతున్న వేళ జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి నిఖిత పంత్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజేందర్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ పాశ్ కాలనీ ఫేస్2, 16డివిజన్ లోని దీనదయాల్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ తో కలిసి స్థానిక కార్పొరేటర్ ఏనుగుల అనీల్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.

*-బాలాపూర్ జూన్ 2 (నిఘా న్యూస్):*



అమీర్ పేట్ జనరల్ ఆస్పత్రిలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో డాక్టర్లు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**మేడ్చల్, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు వీర్లపల్లి రజిత రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన అమర వీరులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, సీఈవో దిలీప్ కుమార్, వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, జడ్పిటిసి మహంకాళీ జిల్లా కో - ఆప్షన్ సభ్యులు, మండల ఉపా అధ్యక్షులు గోపని వెంకటేశం ఎంపీటీసీ లు నీరుడి రఘు, సలేంద్ర కుమార్ ఎంపీడీవో జి.వసంత లక్ష్మి ప్రజా ప్రతినిధులలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాను ప్రగతి పథంలో నిలుపాలి

- ఎన్నికలు ప్రశాంతంగా జరుపటంలో జిల్లా పోలీస్ విశేష కృషి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన మహోద్యమంలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాదనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకుఘనమైయీ నివాలులు అర్పించారు. ఆదివారం జిల్లా సమీకృత కలక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌవరవందనం స్వీకరించారు. ఈ సంధర్బంగా అమే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోకి అడుగిడుతున్నామని పేర్కొన్నారు. ఉత్సాహ పూరితమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉద్యమ కారుల ఆశయాలు, ఆకాంక్షల నేరే వేర్చే దిశలో అందరు పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో పయనించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన శాసనసభ, లోక సభ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించుటలో, అధిక సంఖ్యలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొనుటలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు అన్ని స్థాయిల ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.




అంతకు ముందు సమీకృత కలెక్టరేట్ లోగల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి వందన సమర్పణ చేసి, అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో పాస్లస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిదాం అనే నినాదంతో ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలను తిలకించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రూపేష్ ట్రైనీ ఐఏఎస్ మనోజ్ అదనపు కలెక్టర్లుచంద్రశేఖర్, మాధురి జిల్లా అధికారులు ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోనియా తెగింపుతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

**సిద్దిపేట, జూన్ 2 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంల, పిలుపు మేరకు ఆదివారం, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు దరువు ఎల్లన్న దుర్గం భాస్కర్ మంధాల భాస్కర్లతో కలిసి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొండపాక విజయ్ కుమార్, హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద ఉన్న అమరుల స్థూపం ముందు పుష్పగుచాలను పెట్టి నివాలర్పించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నాటి తెలంగాణ ఉద్యమ స్మృతులను గుర్తుచేస్తూ, ఎంతోమంది విద్యార్థులు స్వరాష్ట్రం కోసం చేస్తున్న ప్రాణత్యాగలను చూసిన తల్లి సోనియాగాంధీ మనసు చెలించి, రెండు రాష్ట్రాలలో అధికారం కోల్పోతుంది అని తెలిసి కూడా నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత తల్లి సోనియా గాంధేనని అన్నారు. ఇచ్చిన తెలంగాణను దశాబ్ద కాలంగా పాలించిన బీఆరెస్ నాయకులు సోనియా గాంధీని మర్చిపోయి అమరుల సమాధులపై రాజకీయ



పునాదులు నిలుపుకొన్న బీఆరెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పినారని అన్నారు. వారి వెంట ఐ ఎన్ టి యూ సి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ రవీందర్ గౌడ్ శ్రీను పర్మేష్‌లు ఉన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**ధర్మపురి, జూన్ 2 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ముత్యాల కరుణ శ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అంబటి రజిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్సై టి సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి లక్ష్మణ్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని బంజేరుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నందిమేడారం ప్యాక్స్ కార్యాలయంలో ప్యాక్స్ చైర్మన్ బలరాం రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. నందిమేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. వెంకట్ సచిన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది. జెండా ఆవిష్కరణ అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వీట్స్ పంపిణీ కార్యక్రమం జరిగినది. అధికారులు పాల్గొన్నారు.

# డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**డోర్నకల్, జూన్ 2 (నిఘా న్యూస్):** ప్రత్యేక తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాల సందర్భంగా ఆవిర్భావ వేడుకలను కుల మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించామని మున్సిపల్ వీరన్న కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీనివాస్ .మైనార్టీ నాయకులు అన్నారు, ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పండ్లు స్వీట్స్ పంచారు. డోర్నకల్ బైపాస్ లోని అమరవీరుల స్థూపం దగ్గర ఉద్యమకారులు నాయకులు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వేడుకలను నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలోని మెయిన్ బజార్ లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుమేర్ చంద్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పండ్లు స్వీట్స్ పంచారు. గాంధీ సెంటర్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమరులైన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పాటు చేశారని



రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లావుల హరి కృష్ణ, మాదా శ్రీనివాస్ తాల్లూరి హనుమ శీలం శ్రీనివాస్, కృష్ణమూర్తి రామారావు నాగరాజు వరుణ్ ఖాదర్ బాబా గౌస్ ఉస్మాన్ గాయకులు. ఉపేందర్ రవీందర్ దాసరి నాని పాషా పాల్గొన్నారు.

# అర్బన్ కాలనీలో తీవ్ర నీటి ఎద్దడి

**దమ్మపేట, జూన్ 2 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని అర్బన్ కాలనీ వీధిలో నీటి కొరత తీవ్రంగా ఏర్పడింది, గత ఐదు రోజుల క్రితం అర్బన్ కాలనీ మంచినీటి ట్యాంకు సంబంధించిన విద్యుత్ మోటర్ పెట్టిన బోరులో నీరు అడుగంటడంతో ఇళ్లకు సరఫరా చేయాల్సిన నీరు నిలిచి పోయింది. దీంతో ఆ కాలనీవాసులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దమ్మపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆ కాలనీకు గత నాలుగు రోజులుగా మంచినీటి ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్న సరే, కాలనీలో ఉన్న అందరి ఇళ్లకు నీరు సరఫరా చేయడంలో పంచాయతీ విఫలమైందని అక్కడ కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలకే వేసవికాలం, నీరు వాడుక ఎక్కువ ఉండే సమయంలో పంచాయితీ ద్వారా ఇళ్లకు సరఫరా చేయాల్సిన నీటిలో అంతరాయం ఏర్పడినప్పటికీ పంచాయితీ సరఫరా చేయాల్సిన నీటి విషయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు.



ఇప్పటికైనా అధికారులు ఇళ్లకు నీటీ సరఫరా చేయాలని అక్కడ కాలనీ వాసులు ముక్తకంఠంతో వేడుకున్నారు.




తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య పార్క్ లో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపు లో దాదాపు 100 మంది వయోవృద్ధులకు వైద్యులు ఉచితంగా వైద్య సేవలను అందించారు. ఈ క్యాంపు ద్వారా ఉచిత సేవలు పొందిన వారికి వాకర్స్ అసోసియేషన్ వారు ఉచితంగా అల్పాహారాన్ని, మంచినీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి, డాక్టర్ శ్రీదేవి,సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మీడియా కన్వీనర్ ఐజాక్ రాజ్, దీపిక, రియాజ్ దిన్, పార్క్ వాకర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

*-బాగ్ లింగంపల్లి, జూన్ 2 (నిఘా న్యూస్):*

## తెలంగాణను అభివృద్ధి చేసిన కేసిఆర్

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్లిన ఘనత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి 'కేసిఆర్' దే అని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం అల్వాల్ లో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి జాతీయ జెండాను ఆవి ష్కరించారు. తెలంగాణ అమర వీరులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజక వర్గంలోని తెలంగాణ ఉద్యమ కారులను ఎమ్మెల్యే శాలువా లతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మె ల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని తన ఆమరణ నిరాహార దీక్షతో సాధించి,తన పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషో ర్, బీఆర్ఎస్ నాయకులు మురుగేష్, బద్దం పరుశు రామిరెడ్డి, అనిల్ కిషోర్, సంతోష్, ఢిల్లీ పరమేష్, విజయ శేఖర్, డోలి సుధీర్, వీణ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల గెలుపు కోసం ఏడుపాయలలో పూజలు



**మేడ్చల్, జూన్ 2 (నిఘా న్యూస్):** బిజెపి నాయకులు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మెదక్ ఏడుపాయల దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించి ఈటల రాజేందర్ విజయం సాధించాలని, ప్రధాని మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ కూటమిని గెలుస్తుందని, ప్రత్యేకించి 400 ఎంపి సీట్లు గెలువడానికి వనదుర్గా భవానీ దేవి ఆశీర్వదాలు పుష్కలంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి ఈటల రాజేందర్ అఖండ విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా తెలంగాణ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబీసీ ఆత్మీయ సమ్మేళనానికి తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన ఓబీసీ నాయకులు ఈ కార్యక్రమంలో గణనీయమైన సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంకితభావంతో కూడిన నాయకత్వాన్ని అభినందిస్తూ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ఆనంద్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించారు.

## పాలకుర్తిలో రాష్ట్ర అవతరణ దినోత్సవం




**పాలకుర్తి. జూన్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాను ఎగురవేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డిఈ కార్యక్రమంలో ఎస్ఐలు సాయి ప్రసన్న కుమార్,లింగారెడ్డి, నరేష్,శ్రీను, దరాజేందర్, కుమారస్వామి, యాకన్న, రాజ్ కుమార్, ప్రశాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా మహేందర్



**అడ్డగుడూర్, జూన్ 2 (నిఘా న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా విడుదల చేసిన న్యాయ్ గ్యారంటీ లను తెలంగాణ రాష్ట్రం లో అతి ఎక్కువ మంది ప్రజలకి చెరావేసి విస్తృతంగా ప్రచారం చేసిన అడ్డగూడూర్ మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన చేడే మహేందర్ నీ జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి వి శ్రీనివాస్ ప్రశంసిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గా నియమించారు. ఈ సందర్భంగా చేడే మహేందర్ మాట్లాడుతూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా నా నియామకానికి సహకరించిన భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కి, జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ కి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి సురభి ద్వివేవికి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకంతో గౌరవంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను పార్టీ ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధి కోసం అనునిత్యం కష్టపడి పని చేస్తానని అన్నారు.

# మోడీ హ్యాట్రిక్ దేశానికి ప్రమాదకరం

### కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుంది

### నిబద్ధతగల కమ్యూనిస్టు టివి చౌదరి




**ఖమ్మం జూన్ 2(నిఘా న్యూస్)**
19వ లోక్ సభకు సంబంధించి జరిగిన ఎన్నికల్లో మోడీ మరోసారి విజయం సాధిస్తే దేశానికి ప్రమాదమని,ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి పెనుముప్పు పొంచి ఉన్నదని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు.టి.వి. చౌదరి నాల్గోవ వర్ధంతిసభను ఆదివారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్ భావనంలో నిర్వహించారు.సభకు ముందు టి.వి.చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యర్రబాబు అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ,సుదీర్ఘకాలం కమ్యూనిస్టుపార్టీ ప్రజా ఉద్యమాలలో పనిచేసిన టి.వి. చౌదరి నిబద్ధత గల కమ్యూనిస్టు అన్నారు. కమ్యూనిస్టుపార్టీ నిర్ణయాలను తు.చ తప్పకుండా అమలు చేయడంలో చౌదరి ముందు వరుసలో ఉంటారని హేమంతరావు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ప్రజా ఉద్యమాలకు విశిష్ట సేవలందించారని, ఆయన కార్యదర్శిగా ఉన్నప్పుడు జిల్లాలో సి.పి.ఐ అతి పెద్ద రాజకీయపార్టీగా అవతరించిందన్నారు. గిరిప్రసాద్, మహ్మద్ రజబ్లీ, పువ్వాడ నాగేశ్వరరావుల సహచర్యం టి.వి. చౌదరిని అత్యుత్తమ కమ్యూనిస్టుగా తయారు చేసిందన్నారు. సంక్లిష్టపరిస్థితుల్లో టి.వి. చౌదరి లాంటి అమవీరులను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమాలను చేపట్టాలన్నారు. ప్రజా ఉద్యమ నిర్మాణమే టి.వి. చౌదరిని ఇచ్చే సరైన నివాళి అని హేమంతరావు తెలిపారు. దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని అందుకనుగుణంగా పార్టీ కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ముదస్తు సర్వేల ప్రకారం మళ్ళీ మోడీ అధికారంలోకి వస్తే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు పోరాటాలు,త్యాగాలు తప్పక పోవచ్చునన్నారు.కార్పోరేట్ శక్తులు వాటి అనుకూలురు తప్ప మిగిలిన వారికి మోడీ వారికి ఇబ్బందులు తప్పక పోవచ్చునని హేమంతరావు తెలిపారు. దేశంలో పరిస్థితుల కనుగుణంగా ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తూ సమరశీల పోరాటాలతో కమ్యూనిస్టుపార్టీ నడపాలని అందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నివాళు లర్పిస్తున్నామని, ఉద్యమంలో పాల్గొన్నప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. చైతన్యపు గడ్డపై మతోన్మాద ప్రమాదం పొంచివున్నదని ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానలు ప్రసంగించగా, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్.కె. జానిమియా కొండపర్తి గోవిందరావు లు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ ఎమ్మెల్సీగా నవీన్ రెడ్డి

### షాద్ నగర్‌కు చెందిన బిఆర్ఎస్ నేత నవీన్ రెడ్డి



**షాద్ నగర్ జూన్ 2(నిఘా న్యూస్)**
మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి గెలుపు 111 ఓట్లు తో కాంగ్రెస్ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డి పై గెలుపొందారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలం మొదలగుడ గ్రామానికి చెందిన నవీన్ రెడ్డి గతంలో మొదటగా2006 సంవత్సరంలో ఉమ్మడి మామిడిపల్లి గ్రామపంచాయతీకి ఉపసర్పంచ్ గాహూపని చేశారు.2014 సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉమ్మడి కొత్తూరు మండలం జడ్పిటిసిగా పోటీ చేసి విజయం సాధించి మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా పనిచేశారు. మహబూబ్ నగర్హూవిమ్మెల్సీ స్థానం కాలి కావడంతో బిఆర్ఎస్ పార్టీ నుంచి పొడిచేసి111 ఓట్లతో నగర కుంట నవీన్ రెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీగా విజయం సాధించారు.

## ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్‌పై హత్యాయత్నం

### మాంటిసోరి కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రాజేందర్ గౌడ్ పరిస్థితి విషమం




**పెబ్బేరు జూన్ 2 (నిఘా న్యూస్)**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని మాంటిసోరి కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రాజేందర్ గౌడ్ పై శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు హత్య యత్నానికి పాల్పడ్డారు.కోడేరు మండలం రాజాపురం గ్రామానికి చెందిన రాజేందర్ గౌడ్ పెబ్బేరులో గత కొన్ని సంవత్సరాలుగా మాంటిసోరి విద్యాసంస్థను నెలకొల్పి నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మారణాయుధాలతో రాజేందర్ గౌడ్ ఇంటికి వచ్చి అతనిపై దాడికి పాల్పడ్డారు. గొంతుపై నరకడంతో రాజేందర్ గౌడ్ తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. హత్యాయత్నానికి గల కారణాలు తేలయరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

## ఉద్యమ కారులకు సరైన గుర్తింపు లభించింది



**ధర్మపురి జూన్ 2(నిఘా న్యూస్)**
నియోజకవర్గంలోని ధర్మారం మండలంలోని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనడానికి అవకాశం కల్పించింది.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం రోజున జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ధర్మారం మండలం రచ్చపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని ఉద్యమకారులు మూల మల్లేశం,చింతల తిరుపతి,సొల్లు ఓదెలు తరలి వెళ్లారు.సీఎం రేవంత్ రెడ్డి పిలుపుతో హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు హాజరు అయ్యారు. వీరికి తగిన ఏర్పాట్లు, వసతులను ప్రభుత్వం కల్పించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమకారులకు ఇచ్చిన ఇదే గుర్తింపును ఎప్పటికీ కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.ఉద్యమ ఆకాంక్షలను,అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రంగశాయిపేటలో రాష్ట్ర అవతరణ వేడుకలు



**వరంగల్ జూన్ 2 (నిఘా న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం 42వ డివిజన్ నెహ్రూ సెంటర్ బొడ్రాయి దగ్గర జాతీయ జెండాను ఆవిష్కరించి, దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏలుగు సంబేశం 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణ చందర్ మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్ దామర కొండ కరుణాకర్ కర్ర కుమార్ అనుమాండ్ల రమేష్, పోశాల మల్లికార్జున్ బత్తిని వీరభద్రయ్య గౌడ్ నగేష్ విలాసాగరం శ్రీనివాస్ జింక కుమార్ కంచ మల్లయ్య.శివకుమార్ సోమలక్ష్మి సోషల్ మీడియా ఇంచార్జ్ మునుకుంట్ల విజయ కందగట్ల హరిత కానుగంటి పద్మ బోల్లి కొండ విజయ చీట్ల హేమలత భకీ స్వరూప లావణ్య అరుణ సుభద్ర బజ్జూరి రేణుక అంబటి రమ తదితరులు పాల్గొన్నారు.

# బలిదానాల ఫలితమే తెలంగాణ ఏర్పాటు

### మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**బాలాపూర్ జూన్ 2 (నిఘా న్యూస్)**
విద్యార్థులు, యువత బలిదానాల కారణంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలలో భాగంగా జిల్లెల్ గూడా చందన చెరువు దగ్గర ఉన్న అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలాపూర్ చౌరస్తాలో మహనీయుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమం కేసీఆర్ మొదలుపెట్టిన కొద్ది సమయంలోనే యావత్ తెలంగాణను ఏకం చేశారని అన్నారు. తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య, రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, పద్మ అంజయ్య, సిద్దాల లార్డ్ బీరప్ప, అనీల్ కుమార్ యాదవ్, బొక్క రాజేందర్ రెడ్డి, మేకల విజయ లక్ష్మీ రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్, మహిళా అధ్యక్షురాలు సునీతా బాల్ రాజ్, నాయకులు శ్రీను నాయక్, శ్రీనివాస్ గుప్తా, గోపీ యాదవ్, బాల్ రాజ్, భారత్, యాదగిరి రెడ్డి, హన్మంతు రావు, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రంలో గోవులకు తిండి కరువు

### అనాధలుగా రహదారులపై జీవనం

### ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకునే వారేరి..?

**వేములవాడ జూన్ 2 (నిఘా న్యూస్)**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలో గోర్లు పెరిగి నడవలేని స్థితిలో కొన్ని, ఆక్సిడెంట్స్ కు గురై వైద్యం అందించక మరి కొన్ని నరకయాతన అనుభవిస్తున్నాయి, మరి కొన్ని చనిపోతున్నాయి.జంతు ప్రేమికులు, మావతావాదులు ఎన్ని సార్లు ఇటు మున్సిపల్ అధికారులకు అటు దేవస్థానం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తూతూ మంత్రంగా తీసుకెళ్ళి మళ్ళీ రెండు మూడు రోజుల్లో వదిలేస్తున్నారు. వేములవాడ పట్టణంలో దాదాపు 20 నుండి ముప్పై గోవులు ఉన్నాయి ఇవి ఎవరివో ఎవ్వరికీ తెలియదని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. దేవస్థానం అధికారులు ప్రయివేట్ వ్యక్తులకు సంబంధించిన గోవులు అని చెప్తున్నారు. ప్రయివేట్ వ్యక్తులు మూగ జీవాల సంరక్షణ చూసుకునే భాధ్యత లేదా అంటున్న జంతు ప్రేమికులు. ఎన్నో సంవత్సరాలుగా వేములవాడ పట్టణంలో గోవులు తిండి లేక రోడ్లపై తిరుగుతూ కవర్లు తింటూ, తాగడానికి నీళ్ళు కూడా లేక విలవిలలాడుతున్నాయి. అనేక ప్రమాదాలకు గురై చనిపోతున్నా ప్రభుత్వం స్పందించి వాటికి సరైన వైద్యం చేయించి గోవుల సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వేములవాడ పట్టణ ప్రజలతో పాటు జంతు ప్రేమికులు కోరారు.

## హత్యాయత్నం కేసులో నిందితుల రిమాండ్



**ఉప్పల్ జూన్ 2 (నిఘా న్యూస్)**
హత్యయత్నం కేసులో ఐదుగురు నిందితులు ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ ఇనిస్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. నాగోల్ కు చెందిన ఆదిత్య(24) అతని ఫ్రెండ్స్ శామిక్, వంశీ ముగ్గురు కలిసి శనివారం తెల్ల వారు జామున 4 గంటల సమయంలో ఉప్పల్ నందు గల జైభవాని టిఫిన్ సెంటర్ వద్ద టిఫిన్ చేసిన అనంతరం ఆదిత్య చేతులు కడుగుతుండగా నీళ్లు అక్కడ ఉన్న తాడెం సాయిపై పడ్డాయి. దీంతో ఇరువురి మధ్య గొడవ జరిగింది.సాయి అతని మిత్రులతో కలిసి సీసా పగులగొట్టి ఆదిత్య కు కడుపులో పొడవడంతో బలమైన గాయమై రక్త గాయం అయింది. చికిత్స నిమిత్తం ఆదిత్యను ప్రసాద్ ఆసుపత్రికి తరలించారు. నిందితులైన తాడెం సాయి కిరణ్ అలియాస్ మిల్లు సాయి, కొమ్ము ప్రశాంత్ అలియాస్ చిన్న, లంక నవీన్, హన్మకొండ భరత్ అలియాస్ బబ్లూతోపాటు జైభవాని టిఫిన్ సెంటర్ యజమాని దిగంబర్లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు ఎస్సై రమేష్ కేసు నమోదు చేయగా ఉప్పల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోంది. నిర్ణీత సమయం దాటి ఎవరైనా రోడ్ల మీద టిఫిన్ సెంటర్ గాని, ఏ ఇతర షాపులు గాని నిర్వహించిన యడల వారి పై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి హెచ్చరించారు.

# అభ్యర్థుల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ల తరలింపు

### పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి

### డా.ఎ. మల్లికార్జున



**విశాఖపట్నం జూన్ 2 (నిఘా న్యూస్)**
విశాఖపట్టణం లోక్ సభ నియోజకవర్గ పరిధిలో పోలైన పోస్టల్ బ్యాలెట్లను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈసీఈ బ్లాక్ నుంచి ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఫెసిలిటేషన్ కేంద్రాల ద్వారా ఉద్యోగులు వేసిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఎన్నికల అనంతరం ఏయూలోని ఈసీఈ బ్లాక్ లో భద్రపరిచారు. జూన్ నాలుగవ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుగుణంగా ఆయా ఓట్లను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల సమక్షంలో విభజించి వాటిని ఆదివారం ఉదయం పటిష్ట భద్రత నడుమ ఆయా స్ట్రాంగ్ రూమ్‌లకు తీసుకెళ్లారు. ఎస్. కోట పరిధిలో విశాఖ లోక్ సభ స్థానానికి పోలైన ఓట్లను కూడా ఆదివారం ఉదయం అక్కడ నుంచి ఇక్కడికి తీసుకొచ్చారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని రకాల చర్యలు తీసుకొని అభ్యర్థుల సమక్షంలో ప్రక్రియను నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. మొత్తం ప్రక్రియను నిబంధనల అనుసరించి వీడియో గ్రఫీ చేశారు. అదేవిధంగా సర్వీస్ ఓటర్లు పంపించిన ఈటీపీబీఎస్ పోస్టల్ బ్యాలెట్లు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకోగా ఇంత వరకు ఖజానాలో పోలీసుల సమక్షంలో భద్రపరిచారు. వాటిని అభ్యర్థుల సమక్షంలో ఏయూలోని స్ట్రాంగ్ రూమ్‌కు ప్రత్యేక వాహనం ద్వారా తరలించారు. అనంతరం వాటిని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి సీళ్లు వేశారు. పార్లమెంటు నియోజకవర్గ కౌంటింగ్ అబ్జర్వర్ అమిత్ శర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జాయింట్ పోలీస్ కమిషనర్ కె. ఫక్కీరప్ప, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ ఫ్యాక్టరీపై చర్యలకు సిఐటియు డిమాండ్

### పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో

### 35 మందికి తీవ్ర అస్వస్థత



**తిరుపతి జూన్ 2 (నిఘా న్యూస్)**
ఏర్పేడు మండలంలోని సీఎంఆర్ ఎకో అల్యూమినియం కర్మాగారంలో శనివారం జరిగిన ప్రమాదానికి,35 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురి కావడానికి పూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో అన్నారు.ముందస్తు రక్షణ చర్యలు లేకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి,35 మంది కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంటలు అధికంగా రావడానికి మోనో క్రోటోఫాన్ పురుగుల మందు డబ్బాలను నిప్పులో వేసి సమస్య పెరగడానికి కారకులయ్యారని ఆరోపించారు.కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కు కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. విది నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కానుగంటి రాజు



**సికింద్రాబాద్ జూన్ 2 (నిఘా న్యూస్)**
దేశవ్యాప్తంగా ఎగ్జిట్ పోల్స్ సైతం కొన్ని పార్టీలకు కొమ్ముగాస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ నేత కానుగంటి రాజు ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా ఎంపీ సీట్లను గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తపరిచారు. మల్కాజ్గిరి ఎంపీ స్థానం నుండి పట్నం సునీత రెడ్డి గెలుపు ఖాయం అయిందని, కంటోన్మెంట్ నుండి సైతం కాంగ్రెస్ అభ్యర్థి గణేష్ గెలుపును ఎవరూ ఆపలేరని ఆయన చాలెంజ్ చేశారు. కేంద్రంలో ఇండియా కూటమికి 250 సీట్లు వస్తాయని ఆయన జోస్యం చెప్పారు. బిజెపి మీడియాను మేనేజ్ చేయడంలో దిట్ట అని, ఎగ్జిట్ పోల్స్ ను తమకు అనుకూలంగా రాయించుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. తెలంగాణలో టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని ఓటమితో కుంగిపోరాదని తమ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడంతోనే వారు తమ వైఫల్యాన్ని ఒప్పుకున్నట్టుగా తెలుస్తుందని కానుగంటి రాజు దుయ్యబట్టారు. టిఆర్ఎస్ కు రెండు వచ్చిన 12 సీట్లు వచ్చిన కృంగిపోయేది లేదని పొంగిపోయేది లేదని ఆయన పేర్కొనడం పార్టీ పతనావస్థకు చేరుకుంది అనడానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com